



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప అన్నమయ్య
మంగళవారం | 3 ఫిబ్రవరి 2026
పేజీలు 8







# హత్యరాలపై నిర్లక్ష్యమేలా?

-బ్రహ్మోత్సవాలపై నిద్ర మత్తులో అధికారులు

- దేవాదాయ శాఖ అధికారి ఎక్కడ?

-వారంలో ఉత్సవాలు ఉన్నా అధికారులకు పట్టదా!

-వివాదాస్పదంగా మారుతున్న అధికారుల తీరు



ఎంతో ప్రసిద్ధి చెందిన రాజంపేట నియోజక వర్గ పరిధిలోని హత్యరాల పుణ్య క్షేత్రంలో ఈనెల 11 నుండి జరిగే బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రసిద్ధి చెందినవి. ఈ పుణ్య క్షేత్రంలో శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి మిగతా 2లో

## ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం

-టిడిపి ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి

**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తెలియజేశారు.సోమవారం రెడ్డివారిపల్లి నందు 60 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో టీడీపి ఇంచార్జ్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గం లో మాటలతో కాదు చేతలతో అభివృద్ధి చేసి చూపుతామని, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టామని, గ్రామ ప్రజల అవసరాలను మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చమర్తి జగన్ మోహన్ రాజు

- టిడిపి నాయకులకు, కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం

**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు,కార్యకర్తపై ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. సోమవారం నాడు రాజంపేట మున్సిపాలిటీ స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని,పట్టణ స్థాయిలో ప్రతి కార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఏ స్థాయిలో ఉన్న నాయకులైన స్థానికంగా ఉన్న పట్టణ కమిటీలతో కలసి పని చేయాలని అన్నారు.పట్టణ నాయకులు మిగతా వారితో కూడా వారితో మిగతా 2లో





## అట్లూరులో ఆర్ఎంపీ కేంద్రాలు సీజ్

నేటి దినపత్రిక సూర్య వార్త ఎఫెక్ట్

-అట్లూరు మండలంలో ఆర్ఎంపీ కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి. మల్లేష్

-తనిఖీల్లో బయటపడ్డ 3 ఆర్ఎంపి కేంద్రాలు సీజ్

**అట్లూరు, మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్యలో సోమవారం ప్రచురితమైన 'శంకర్ దాదా ఆర్ఎంపి' అనే శీర్షిక కథనానికి స్పందించిన కడప జిల్లా డిఎంహెచ్ఓ మిగతా 2లో

## కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్ర కూటమి ప్రభుత్వంపై ఎంపీ అవినాశ్ రెడ్డి అసంతృప్తి



**పులివెందుల మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను పూర్తిగా నిరాశ పరిచిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్లోపోలవరం ప్రాజెక్టు, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి కీలక పథకాలకు కేటాయింపులు తగ్గించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి గతేడాది రూ. 88,000 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ30,000 కోట్లే కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇండ్లపై కూటమి నాయకులు రౌడీల్లాగా కట్టెలు తీసుకొని రాడ్లు తీసుకొని వెళ్లి పగలగొట్టడం నిప్పు పెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లంనశించిపోయిందన్నారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి వాటిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శివాలయానికి సనగరం పట్టాభి రామయ్య కుటుంబ సభ్యులు రూ లక్ష 10వేలు విరాళం



**పెద్ద తిప్పు సముద్రం, మేజర్ న్యూస్:** మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరూ పాక్షేశ్వర స్వామి ఆలయానికి శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య కుటుంబ సభ్యులు లండన్ లో స్థిరపడిన సనగరం లక్ష్మి నరసింహ శర్మ ఆయన భార్య సాయికృష్ణ శ్వేత ఆలయంలో ముక్కుల కారణంగా ఉద్యోగం రావడంతో నెల జీతం రూ లక్ష పదివేల రూపాయలు విరాళం ఇచ్చినట్లు శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య తెలిపారు. అదేవిధంగా సోమవారం సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో శివలింగమునకు పంచామృతాభిషేకం. ఏకవార రుద్రాభిషేకం. స్వామివారిని సుందరంగా అలంకరణ చేసి సప్త హారతి. నక్షత్రా హారతి. మహా మంగళహారతి పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## డైవర్ట్ రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు లో నిర్వహించిన ర్యాలీ అనంతరం(ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పై కూటమినేతల రాజకీయం చేస్తున్నారని మండిపడ్డ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యంశీ వెంకట సుబ్బారెడ్డి. రెడ్యం మాట్లాడుతూ డైవర్ట్ రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. హిందువుల మనోభావాలు దెబ్బతినేలాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్ మాట్లాడటం దారుణం.వైఎస్ఆర్సిపి పార్టీ నిజాయితీగా ఉంది కాబట్టే కూటమి నేతల దుష్ప్రచారంపై సిబిఐ విచారణ కోరింది.కూటమి నేతలకు సుప్రీంకోర్టులో భంగపాటు కలిగిన కూడా వాళ్ళ నీచబుద్ధి మారలేదు.వైసిపి పార్టీ నేతలపై టిడిపి గుండాలు దాడి చేయడం హేయమైన చర్య. పోలీసుల సమక్షంలో టిడిపి కార్యకర్తలు దాడి చేస్తున్న పోలీసులు చూస్తూ నిలబడ్డారు. టిడిపి రాక్షస దాడులు చూస్తుంటే జననేత జగన్ పైన కూడా దాడులు చేయడంలో వెనకాడరు అన్న అనుమానం కలుగుతుంది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మండల వైసీపీ రూరల్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహారెడ్డి, కాజీపేట మండల వైసీపీ నేత ఇండ్ల వెంకట్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి) చర్చించి వారిని కలిపేటటువంటి బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణ స్థాయిలో పార్టీ బలోపేతానికి చర్చించి నాయకులకు, కార్యకర్తలకు చమర్తి జగన్ మోహన్‌రాజు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,గ్రామ అధ్యక్షులు కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి) దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాము. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అట్లూరులో ఆర్ఎంపీ కేంద్రాలు సీజ్

(మొదటి పేజీ తరువాయి)ఆదేశాల ప్రకారం సోమవారం అట్లూరు మండలంలో 3 ఆర్ఎంపి కేంద్రాలపై డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి మల్లేష్ తన బృందంతో తనిఖీ చేయగా అట్లూరు మండలం లోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మూడు ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలు అతిక్రమించి ప్రథమ చికిత్స కేంద్రం పేరిట నిర్వహిస్తుండడంతో సీజ్ చేశారు అట్లూరు క్రాస్ రోడ్డు లోని పి శ్రీనివాసులు రెడ్డి ప్రథమ చికిత్స కేంద్రం వద్ద రోగులకు అత్యంత ప్రమాదకరమైన రీతిలో హైయాంటీబయాటిక్స్ వాడుతున్నట్లు గుర్తించి సీజ్ చేశారు నిబంధనలకు విరుద్ధంగా మల్లికార్జున ప్రథమ చికిత్స కేంద్రం లో సెలైన్లు బాటిల్స్ ఉపయోగిస్తున్నట్లు వెల్లడి కావడం సెలైన్ బాటిల్స్ వైద్యాధికారులకు దొరకడంతో సీజ్ చేశారు క్రాస్ రోడ్ లోని మధు మెడికల్ స్టోర్ లో ఎటువంటి అర్హత కలిగిన ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాప్ నిర్వహిస్తుండడంతో తనిఖీలో గుర్తించి సీజ్ చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.మల్లేష్ మాట్లాడుతూ అర్హత లేని వ్యక్తులు క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాలని, అంతకు మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి. మల్లేష్, అట్లూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. హమీద, పబ్లిక్ హెల్త్ నర్స్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్లు డి. వెంకటేశ్వర్లు, ఎస్ రజియా సుల్తానా, కె.వీరాంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ పి. రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## హత్యరాలపై నిర్లక్ష్యమేలా?

**(మొదటి పేజీ తరువాయి)మహిమ అందరికి తెలిసిందే.అయితే ఇంత గొప్ప పుణ్య క్షేత్రం లో జరగబోయే బ్రహ్మోత్సవాలకు చేయవలసిన హంగు ఆర్భాటాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతి సారి లాగే ఈ సారి కూడా ఏర్పాట్లు అస్తవ్యస్తం గా మారే అవకాశం ఉందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** హత్యరాల పుణ్య క్షేత్రం బ్రహ్మోత్సవాల విషయంలో దేవాదాయ శాఖ అధికారుల తీరు వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా తెలుస్తుంది.ముఖ్యంగా ఉత్సవాల విషయంలో ఆలయ చైర్మెన్ ,సభ్యులు ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్న ఇక్కడి దేవాదాయ శాఖ అధికారి కి మాత్రం తీరిక లేక పట్టుమని పది రోజులు కూడా లేని సమయంలో నిర్లక్ష్య వైఖరి చూస్తుంటే ఈ సారి కూడా భక్తులకు భంగపాటు తప్పదనే సూచనలు కనిపిస్తున్నాయి.ఇప్పటికే బ్రహ్మోత్సవాలు తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ కమిటీతో చర్యలు చేపట్టవలసిన సమయం ఆసన్నమైన నేటికీ కనీసం ఒక్కటంటే ఒక్క పని కూడా మొదలు కాకపోవడం చూస్తుంటే హత్యారాల పుణ్యక్షేత్రం నిర్లక్ష్యపు నీడలో కొనసాగుతుందని, ఆలయ కమిటీ సిద్ధంగా ఉన్న అందుకు దేవాదాయ శాఖ అధికారుల సహకారం కొరవడడంతో ఏర్పాట్లపై భక్తులలో ఆందోళన వ్యక్తం అవుతుంది.

### దేవదాయ శాఖ అధికారి ఎక్కడ?

హత్యారాల పుణ్యక్షేత్రానికి దేవదాయ శాఖ తరపున ఉన్న అధికారి స్థానికంగా లేకపోవడం, ఆయన తిరుపతి లో ఉండడం, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో ఆలయ కమిటీ సభ్యులకు తెలియచేయకపోవడం, సరైన సమాచారం ఇవ్వకపోవడం,పనులు ప్రారంభిస్తాం, తర్వాత నిధులు విడుదల చేయమని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్న ఉన్నతాధికారుల ఆదేశాలు రాలేదని సదరు అధికారి చెపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడంతో అందరి లోనూ ఎప్పుడు పనులు మొదలవుతాయి, ఎప్పుడు సంబరాలు మొదలవుతాయి అని భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రొద్దుటూరులో విషాద ఘటన

### -అపార్ట్మెంట్ పై నుండి కింద పడి బాలిక మృతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైఎంఆర్ కాలనీ, గురు సాయి రెసిడెన్సీ అపార్ట్మెంట్‌లో శనివారం సాయంత్రం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గురు సాయి రెసిడెన్సీ 3వ బ్లాక్‌లో నివసిస్తున్న పొట్టిపాటి చరితారెడ్డి (13) అనే బాలిక ప్రమాదవశాత్తు అపార్ట్మెంట్ పై నుంచి కింద పడిపోయి మృతి చెందింది. మృతురాలి తండ్రి పొట్టిపాటి రామచంద్ర రెడ్డి ఎరువుల కంపెనీలో ఫర్టిలైజర్స్ ప్రతినిధిగా పనిచేస్తుండగా, తల్లి స్వాతి గృహిణిగా ఉన్నారు. వారి కుమార్తె చరితారెడ్డి కేశవ రెడ్డి స్కూల్‌లో 8వ తరగతి చదువుతోంది. శనివారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో చరితారెడ్డి అపార్ట్మెంట్ పై భాగంలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి కింద పడిపోయినట్లు తెలుస్తోంది. అపార్ట్మెంట్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బాలిక అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గమనించి వెంటనే ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలికను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, దురదృష్టవశాత్తు మార్గమధ్యంలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో అపార్ట్మెంట్ వాసులు, కాలనీ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్నారి మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా ఈ ఘటనతో వైఎంఆర్ కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి.

## కరువు కల్లోలాన్ని కావ్యంగా చిత్రించిన రైతుకవి

### -బైరపురెడ్డి నారాయణ రెడ్డి

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** 1952లో రాయలసీమలో వచ్చిన కరువు కల్లోలాన్ని 'రాయలసీమ రైతు' కావ్యంగా చిత్రించిన రైతుకవి బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా॥ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం కర్షకకవి బైరపురటడ్డి రెడ్డినారాయణ రెడ్డి 104వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. తర్వాత డా॥ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి రాయచోటికి సమీపంలోని రెడ్డివారి పల్లెకు చెందినవారని, వ్యవసాయ కుటుంబంలో జన్మించారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే మాటకు నిదర్శనంగా రెడ్డినారాయణ రెడ్డిని పేర్కొనవచ్చని, 5వ తరగతి మాత్రమే చదువుకున్న ఆయన పుస్తక పఠనంతో కవిగా మారి జనం మెచ్చేలా రచనలు చేసి సాహితీజగత్తులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది సుమతి, రాణి, అరుణకుమారి, హరికృష్ణ, పాఠకులు రామమోహన్, రవిశంకర్, నరేష్, సుబ్బారెడ్డి, సాయిబాబు, శ్రీహరి యాదవ్, శ్రీనివాసులు, సుమలత, అనుష్క, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## డబుల్ ఇంజన్ సర్కార్.. డొక్కింజన్ సర్కార్

**- బడ్జెట్లో ప్రత్యేకహోదాపై ప్రస్తావనే లేదు - డా.ఎన్.తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్.. డొక్కింజన్ సర్కార్ లా తయారైందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎక్కువ నిధులు వస్తాయని, అభివృద్ధి పరుగులు తీస్తుందని ఎన్నికల ముందు టిడిపి కూటమి నాయకులు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక పరిస్థితి రివర్స్ అయిందన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేకహోదా పై బడ్జెట్ లో ప్రస్తావనే లేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ అడ్రస్ లేవన్నారు. దీంతో పాటు మరిన్ని రాష్ట్ర విభజన హామీలపై ఊసే లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఆయా షెడ్యూల్లోని సంస్థలను తెలంగాణ నుంచి ఏపికి తరలించలేదని, డబుల్ ఇంజన్ సర్కార్ ఏపి పాలిట ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా తయారైందని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## "పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్




**పులివెందుల మేజర్ న్యూస్:** 02-02-2026 వ తేదిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సబ్ జైలు సూపరిండెంట్, ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్ మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల ఇళ్ళపై దాడులు హేయమైన చర్య

**- వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద,వారి ఇళ్లపైన దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం ఇది హేయమైన చర్య అని దువ్వూరు మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఖండించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, మాజీ మంత్రులను కక్ష సాధింపుతో దాడులు చేయడం, మహిళలు అని కూడా చూడకుండా అసభ్యకరమైన పదజాలాలతో దాడులతో పెట్రేగిపోవడం, ప్రజలను నమ్మించాలని వివాదాస్పదమైన ఫ్లెక్సీలు వేయడం ముఖ్యంగా రాష్ట్ర ప్రజలను భయానికి గురి చేసేలా దాడులు చేయడం, రాజకీయంగా టిడిపి వారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇటీవల తిరుపతి మాజీ ఎమ్మెల్యే భువన కరుణాకర్ రెడ్డి , మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జోగి రమేష్ ల పైన ఆస్తులపైన దాడులు చేయడం అమానుషం అని ఆయన ఖండించారు. రాజకీయంగా చూసుకోవాలి కాని వ్యక్తిగతంగా ఇళ్ళపై దాడులు చేయడం సోచనియమన్నారు. వైసీపీ వారిపై దౌర్జన్యాలకు దిగిన వారిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో శెట్టిపల్లి వీఆర్ఏ మృతి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** శెట్టిపల్లి గ్రామ వీఆర్ఏ గోటూరి వీర నాగయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగాలేక చికిత్స పొందుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఆరోగ్యం విశ్వవించడంతో సోమవారం తుది శ్వాస విడిచారు. వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది పార్టీవ దేహాన్ని సందర్శించి కుటుంబీకులను పరామర్శించారు. మంగళవారం తన స్వగ్రామమైన శెట్టిపల్లిలో అంత్యక్రియ నిర్వహిస్తున్నట్టు కుటుంబీకులు తెలిపారు.

### తూర్పు వీరాంజనేయ స్వామి, వెలమ వారి పల్లి శివాలయం ప్రాంతంలో

# ఆక్రమణలను తొలగించండి

**-మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘం నేతలు**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే. వేలమవారిపల్లె శివాలయం పరిసరాల్లో అలాగే పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ముని కుమార్కు హిందూ జేఏసీ కన్వీనర్ కొప్పల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు కొంగనపల్లె మురళి మోహన్ ,జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వశీగళ గోవర్ధన్ రెడ్డి, హిందూ సంఘ నేతలు శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ, రోడ్డును కూడా ఆక్రమించుకున్నారని కె.వేలమవారిపల్లెకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. అంతేకాక తమకు సంబంధం ప్రభుత్వ బంజరు భూములను, ఎలాంటి ప్రభుత్వ డీకేటి పట్టాలు లేకపోయినా అక్రమంగా ఆక్రమించి రహదారిని మూసి వేస్తున్నారని వారు ఆరోపించారు. గ్రామస్తులు రోడ్డు నిర్మాణ విషయమై వారిని ప్రశ్నించగా వారు ఎవరొచ్చిన ఏం చేయలేరని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఎదురుగా తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఇంటి వారు ఆలయ ప్రాంతంలో న ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, మురుగునీటిని బయటకు వదులుతున్నారని పేర్కొన్నారు. ఈ రెండు సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేకపోతే ధర్నా కార్యక్రమం చేపడతామని వారు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మునికుమార్ మాట్లాడుతూ తక్షణ మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ నాయకులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక



**పెద్ద తిప్పసముద్రం, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పెద్దతిప్ప సముద్రం మండలం పట్టేంవాండ్లపల్లిలో ఆర్.చంద్రారెడ్డి. కందుకూరులో నక్కల శ్రీనివాసులు. కమ్మ చెరువు ఆర్. మంజునాథ్ రెడ్డి. కాట్నగల్లు గ్రామపంచాయతీలో ఎం బాబు రెడ్డి అధ్యక్షుల తో పాటు యూత్ లీడర్ సాదిక్ భాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీపీ జి మహమ్మద్ మాట్లాడుతు సమావేశానికి ఏర్పాటు చేసి వైయస్సార్సీపి శ్రేణుల సమక్షంలో అందరి అనుమతితో గ్రామ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కలిసి నూతన గ్రామ అధ్యక్షులను అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి మహమ్మద్.జెడ్పిటిసి ఉంగరాల శివన్న. వైస్ ఎంపీపీ శోభా శంకర్. మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున. సర్పంచులు లక్ష్మీదేవి శ్రీనివాసులు. రహమతుల్లా. సందీప్ రెడ్డి.ఎంపీటీసీలు కాంతమ్మ శ్రీనివాసులు రెడ్డి. కేశవ. పిటిఎం మండల పరిశీలకులు కోటిరెడ్డి మాధవరెడ్డి. దూలం రవికుమార్ రెడ్డి. బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ రెడ్డి. యువ నాయకులు టంగుటూరి చరణ్. బి.గఫూర్. ఇమామ్.బాబు రెడ్డి. పి.లక్ష్మీపతి.మాజీ ఎంపీటీసీ శ్రీనా. అరవింద్ రెడ్డి. వెంకటసుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో ఆరోగ్య రక్షణ

**- బిటెక్ రవి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం**



**వేంపల్లె మేజర్ న్యూస్:** మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యానికి రక్షణ పొందవచ్చని టిడిపి క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్ అన్నారు. సోమవారం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి ముందస్తు జన్మదినం వేడుకల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో టిడిపి ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. అలాగే తమ అభిమాన నేత బిటెక్ రవి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బిటెక్ రవి ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఫయాజ్, ఎద్దుల రామచంద్ర, రమణ, కరిముల్లా, జబిబుల్లా, శివ, బాలకృష్ణారెడ్డి, ఇస్మాయిల్, సాయి, వెంకట్రామిరెడ్డి, వెంకటశివ, తిరుమల్ రెడ్డి, షఫీ, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరులో డయాలసిస్, వితంతు పెన్షన్ల పంపిణీ

**వల్లూరు మేజర్ న్యూస్:** వల్లూరు గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్, గంగులమ్మలకు మంజూరైన డయాలసిస్, వితంతు పెన్షన్లను సోమవారం వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వరరెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిల సంకల్పమని పేర్కొన్నారు, ప్రజా సంక్షేమంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సోషల్ వెల్ఫేర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు..



# అంబటి రాంబాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బలిజ సంఘం నేతలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, కాపు నేత అంబటి రాంబాబుపై జరిగిన దాడిని పులివెందుల కాపు నేతలు ఖండిస్తూ ఈ కుట్ర వెనుక ఉన్న వారిపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై ఉన్న వివాదం గురించి మాట్లాడినందుకు అంబటి పై హత్యాయత్నం చేస్తూ , ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసి తిరిగి ఆయన పైనే కేసు పెట్టి జైలుకు పంపించడం హేయమైన చర్య ప్రభుత్వ తీరు ను ఎండగడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియచేయడాన్ని కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ వారు దాడులు చేయడం దారుణమని విమర్శించారు, ఇప్పుడు జరుగుతున్న ప్రతి పరిణామానికి చంద్రబాబు లోకేష్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో జరుగుతున్న దాష్టీకాలను ప్రజలంతా చూస్తున్నారని, ఇప్పుడు మీరు చేస్తున్న చర్య లకు , మాటలకు, చేష్టలకు ప్రతి చర్య తప్పదని తెలిపారు. కార్యక్రమం లో బలిజ సంఘంనాయకులు ఆలయ ఛైర్మెన్ బ్యాటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గాజుల జయ కుమార్ , ఐటీ వింగ్ నాయకులుశివ,యూత్‌నాయకులుమహీధర్ ,బెల్దారి సంఘం నాయకులు పెద్ద వీరయ్య పాల్గొన్నారు

# మిగిలిన 'సూపర్ సిక్స్' హామీలను వెంటనే అమలు చేయాలి

– కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి డిమాండ్

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలలో అమలు కాని వాటిని కనీసం 2026 నూతన సంవత్సరంలోనైనా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కోరారు. సోమవారం ఖాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంఅధికారంలోకివచ్చి19నెలలు గడుస్తున్నా.. కీలకమైన హామీలను విస్మరించడం శోచనీయమన్నారు. నిరుద్యోగ భృతి: నెలకు ₹3,000 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదని, తద్వారా ఒక్కో నిరుద్యోగి ₹57,000 నష్టపోయారని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి: 19-59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు నెలకు ₹1,500 చొప్పునఇవ్వాల్సిన సాయాన్ని ప్రభుత్వం ఎగ్గొట్టిందని, దీనివల్ల కోటి 20 లక్షల మంది మహిళలు ఒక్కొక్కరు28,500 కోల్పోయారని విమర్శిం చారు. 50 ఏళ్లకే పెన్షన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ అతీగతీ లేదని, దీనివల్ల



లబ్ధిదారులకు 76,000 మేర నష్టం వాటిల్లిందని లెక్కలు వివరించారు. వచ్చే ఫిబ్రవరి నుంచైనా ఈ మూడు పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్, నాయకులు హాజీ గౌస్, రమణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫర్ స్టార్..

- బదిలీలే ఆయనకు బహుమతులు
- ఖాకీ నిబద్ధతకు 'ట్రాన్స్‌ఫర్' పరీక్ష
- తగ్గని పౌరుషం...లొంగని శ్రీరామ్
- వ్యవస్థను వణికించిన నిజాయితీ 18 ఏళ్లలో 30 సార్లు బదిలీ
- రాజీపడితే కుర్చీ.. ధర్మం కోసం నిలబడితే బదిలీ..ఇదీ సిఐ శ్రీరామ్ ప్రస్థానం



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** వస్థతో యుద్ధం 30 సార్లు స్థానచలనం కొందరు అధికారులు ఏళ్ళ తరబడి ఒకే చోట తిష్టవేసేందుకు రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. కానీ, శ్రీరామ్ అనే పేరు వింటే ఆ వ్యవస్థే భయ పడుతుంది. ఎందుకంటే ఆయన నిఘంటువులో రాజీ అనే పదానికి చోటు లేదు. 18 ఏళ్ళ సుదీర్ఘ పోలీస్ సర్వీసులో ఏకంగా 30 సార్లు బదిలీ కావడం అనేది భారత పోలీస్ చరిత్రలోనే ఒక అరుదైన, ఆశ్చర్యకరమైన విషయం. 2007లో అనంతపురం జిల్లా ముదిగుబ్బలో ఎస్‌ఐగా ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీరామ్ అడుగు పెట్టిన ప్రతి చోటా చట్టాన్ని కాపాడటమే తన ధర్మంగా భావించారు. రాజకీయఒత్తిళ్ళను పట్టించుకోకుండా, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ఆయన చేసిన నేరం. అందుకే ప్రొద్దుటూరులో కేవలం 40 రోజులకే బదిలీ అయిన సందర్భాలుకూడాఆయనకెరీర్‌లో ఉన్నాయి. కంబదూరు, పుట్టపర్తి, రాయదుర్గం, ఆదోని తాజాగా ప్రొద్దుటూరు. ఇలా ఊర్లు మారాయి, కానీ ఆయన ధరించినఖాకీ డ్రెస్ విలువ మాత్రం మసకబారలేదు. కుటుంబానికి దూరం ధర్మానికి దగ్గర...బదిలీ అంటే కేవలం ఒక ఊరు మారడం కాదు, కుటుంబం మొత్తం అతలాకుతలం అవ్వడం. 18 ఏళ్లలో 30 సార్లు సామాన్లు సర్దుకోవడం అంటే ఒక మనిషి ఎంతటి మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలి. వ్యక్తిగతసుఖాలకంటేవృత్తి ధర్మానికే ఆయన పెద్దపీట వేశారు. అందుకే ప్రజల దృష్టిలో ఆయన ట్రాన్స్‌ఫర్ స్టార్ అయ్యారు. నిజాయితీగా ఉండటం కష్టమే కావచ్చు కానీ అది ఇచ్చే ఆత్మతృప్తి వెలకట్టలేనిదని శ్రీరామ్‌పయనం నిరూపిస్తోంది. అధికారం ముందు తలవంచని ఇలాంటి అధికారులు ఉన్నంత కాలమే సామాన్యుడికిన్యాయంపైనమ్మకం ఉంటుంది. కుర్చీలుమారినా,ప్రాంతాలుమారినా శ్రీరామ్ లాంటి 'రియల్ స్టార్'ల సంకల్పం ఎప్పటికీ మారదు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ బాల మద్దిలేటి

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ బ్యాంక్ సంబంధిత "ఓటీపీ" లను ఎవరికి చెప్పకూడదని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాల మద్దిలేటి సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా తమ బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అసాంఘిక కార్యక్రమాల వల్ల కుటుంబాల్లో ఆర్థిక నష్టాలు జరుగుతాయని, డబ్బుల కోసం కుటుంబ కలహాలు, భార్యా పిల్లలపై హింస, ఇంటి వస్తువులు అమ్ముకునే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. దీని ఫలితంగా దొంగతనాలు కూడా పెరుగుతాయని హెచ్చరించారు.



పిల్లల భవిష్యత్తే లక్ష్యం కావాలి : తల్లిదండ్రులు తమ పిల్లలను కూలి పనుల వైపు మళ్లించకుండా, మంచి చదువు అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సూచించారు. చదువే వ్యక్తి జీవితాన్ని, కుటుంబ భవిష్యత్తును మార్చే శక్తి కలిగిందని పేర్కొన్నారు. అవయవ ప్రమాదాలపై హెచ్చరిక : అల్ప వయసు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, వాటి వల్లప్రమాదాలుఎక్కువగాజరుగుతాయని, ఆర్థికంగా కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పోలీసులు ఎప్పుడూ మీతోనే : ఏవైనా సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని, తమ ఫోన్ నంబర్లను ప్రజలకుఅందుబాటులోఉన్న ప్రదేశాల్లో ప్రదర్శిస్తున్నామని అధికారులు తెలిపారు. యువత చదువుపై దృష్టి పెట్టాలి : యువకులు బాగా చదివి మంచి స్థాయికి చేరుకోవాలని, చదువు మరియు స్థిరమైన ఆదాయం ఉంటేనే కుటుంబ జీవితం సాఫీగా సాగుతుందనిసూచించారు. కెరీర్,చదువుకు సంబంధించిన సందేహాలుఉంటే తనను సంప్రదించాలని, అవసరమైన సలహాలు ఎప్పుడూ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాననిఎస్సై శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. తామూ ఇదే విధమైన పరిస్థితుల నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చామని, గ్రామ యువత బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సీఐ బాల మద్దిలేటి కోరారు. మొత్తంగా ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, నవ్వుతూ, సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించిన ఫ్రెండ్లీ పోలీస్గా సీఐ బాల మద్దిలేటి, ఎస్సై శ్రీనివాసులు రెడ్డి ప్రజల మన్ననలు పొందారు

# విశ్వం సివిల్ విద్యార్థులకు డ్యామ్ ఇంజినీరింగ్‌పై అవగాహన

– అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదీప్ రెడ్డి పర్యవేక్షణ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని అంగళ్లు ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు గత నెల 31న తిరుపతిలో ఉన్న కల్యాణి డ్యామ్‌ను విద్యా సందర్శన (ఫీల్డ్ విజిట్) చేశారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులకు డ్యామ్ యొక్క సాధారణ పరిచయం నుంచి నిర్మాణ విధానం,నీటి నిల్వ సామర్థ్యం,నీటి విడుదలవ్యవస్థ,భద్రతా చర్యలు,నిర్వహణ విధానం వంటి అన్ని సాంకేతిక అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎఇఇ) సుదీప్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఆయన విద్యార్థులకు ఎంతో ఓర్పుతో,స్పష్టంగా ప్రతి అంశాన్ని వివరించడం వల్ల ఈ సందర్శన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మరియు విలువైన అనుభవంగా నిలిచింది. ఈ విద్యా సందర్శన ద్వారా విద్యార్థుల్లో డ్యామ్ ఇంజినీరింగ్‌పై ఆసక్తి పెరిగి,వాస్తవ పరిస్థితుల్లో నిర్మాణ ప్రాముఖ్యతను అర్థం చేసుకునే అవకాశం లభించింది. ఇలాంటి ఫీల్డ్ విజిట్లు విద్యార్థుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని సివిల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు పేర్కొన్నారు

# రాష్ట్ర స్థాయి విజేత విహితకు సన్మానం



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బి ఆంగ్ల భాష ప్రతిభా పోటీల్లో ఉన్నత ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచిన ఒంటిమిట్ట హై స్కూల్ ప్లస్ కు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని చిన్నరెడ్డి విహిత కు సోమవారం నాడు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో రెపరెపలాడించిన ఘనత విహిత కు దక్కుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు రౌఫ్ బాష, చంద్రశేఖర్, ప్రత్యూష, వెంకటనాయుడు మాట్లాడుతూ అంగ్ల భాషలో ప్రావీణ్యం వున్న విహిత భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సోమవారం సీఐ కృష్ణారెడ్డి సూచనలతో మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో బాలికలపై జరుగుతున్న వివిధరకాలనేరాలనుంచితమనుతాముఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు వివరించారు. అలాగే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండడం,ఎలాంటి పరిస్థితుల్లోతల్లిదండ్రులు,ఉపాధ్యాయులులేదాపోలీసులను సంప్రదించాలో స్పష్టంగాతెలియజేశారు. అంతేకాకుండా మైనర్ బాలబాలికలు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు,నష్టాలు గురించి కూడా అవగాహన కల్పించారు. దీనివల్ల ఎదురయ్యే చట్టపరమైన సమస్యలపై విద్యార్థులను హెచ్చరించారు. ఈకార్యక్రమంలోఎంఈఓగంగిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# సేవకు జాతీయ గుర్తింపు - అభి ట్రస్ట్‌కు గర్వకారణం




– సేవతోనే గుర్తింపు – తిరుపతిలో డాక్టర్ ఎన్ విజయ బాబుకు అవార్డు

**కడప మేజర్‌న్యూస్ :** సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన వైయస్సార్ కడప జిల్లా కమలాపురంకు చెందిన అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయబాబుకు తిరుపతి ప్రాంతంలో జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కారం లభించింది, తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేశారు, ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, పలువురు మేధావులు, ఆధ్యాత్మికవేత్తలు, సేవా తత్పరులు, పురపాలక శాఖ అధికారులు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది, కమలాపురం కేంద్రంగా అభి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, పేదల సహాయం, సామాజిక సేవల రంగాల్లోను ముఖ్యంగా అనాధగా ఎవరు మృతి చెందిన వారికి నేనున్నానంటూ ఎన్నో దహన క్రియలు సంప్రదాయబద్ధంగా చేసిన డాక్టర్ ఎన్. విజయబాబు చేసిన సేవలను గుర్తించి శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఈ పురస్కారంతో సత్కరించారు, ట్రస్ట్ ఫౌండర్ నరసింహులుతో పాటు ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువా, షీల్డ్, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగాడాక్టర్ఎన్. విజయబాబు మాట్లాడుతూ అభి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం అందించిన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నరసింహులుకి, సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు అన్నారు, ఈ పురస్కారం నా సేవలకు మరింత ప్రోత్సాహం, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు, సేవ చేయడమే నా జీవిత లక్ష్యం, నాకు అందిన ఈ గౌరవం సమాజానికి మరింత సేవ చేయడానికి బలంగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తాను, ఈ జీవితంలో నేను నేర్చుకున్న గొప్ప పాఠంసేవేఅనిఆయనపేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తిరుపతిపట్టణానికిచెందిన పలువురు ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..

# జోనల్ మీట్‌లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థిని



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఆదివారం రాయచోటిలో జరిగిన డాక్టర్ బి.ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్‌లోరాజంపేట పట్టణంలోని ఆర్.ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న బి.అక్షర రింగ్ అండ్ బాల్ బ్యాలన్సింగ్ గేమ్ లో ప్రథమ స్థానం లోనూ, పరుగు పందెంలో ద్వితీయ స్థానంలోనూ, క్యాప్ అండ్ స్టిక్‌లో రన్నర్‌గా, బాల్ త్రోలో తృతీయ స్థానంలోరాణించి పతకాలు, సర్టిఫికెట్లు సాధించినట్లు ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్థినీని సోమవారం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లోనూ రాణించాలని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని, తద్వారా చదువులో కూడా రాణించగలుగుతారని తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలోరాణించేందుకుశ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యా ర్థులకు సాంస్కృతిక, క్రీడా రంగాలతో పాటు ప్రత్యేక పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులమేధస్సుకు పదును పెట్టడం జరుగుతుందని తెలిపారు. తమ విద్యార్థిని బి.అక్షర చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరిన్ని పతకాలుసాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పతకాలు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను, ఉపాధ్యాయునీ-ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# ఏఐసిటిఈ మిట్స్ వర్శిటీలో మూడురోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ వారి సహకారంతో కృత్రిమ మేధస్సు,సిలికాన్ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణలు,ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ రీసెర్చ్ అవకాశాలు అనే అంశంపై సోమవారం మూడురోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటీ మద్రాస్ ఆర్ అండ్ డి అడ్వైజర్ ప్రొఫెసర్ దండు రాధాప్రసాదరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలు కేవలం బోధనకే పరిమితం కాకుండా,వినూత్న పరిశోధనల ద్వారా సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు.



ముఖ్యంగా యువ అధ్యాపకులు మరియు విద్యార్థులు స్టార్టప్‌లు,పేటెంట్లు మరియు పరిశోధన ప్రాజెక్టుల వైపు దృష్టి సారిస్తే,జాతీయస్థాయిలో నిధులు పొందే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు.ఇందులో భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ డీఆర్‌డీఓ,రక్షణ మంత్రిత్వ శాఖలో మాజీ శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.ఎస్.భానుమతి ఎస్.ఓ.సి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి డాక్టర్ వీణ ఎస్.చక్రవర్తిలు పాల్గొని పరిశ్రమల్లో డిజిటల్ టెక్నాలజీ సహాయంతో ఉత్పత్తి నాణ్యత పెంచడం,తయారీ సమయం తగ్గించడం,ఖర్చులు నియంత్రించడం మరియు పర్యావరణహిత తయారీ విధానాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.మరియు సిలికాన్ టెక్నాలజీల పాత్ర అత్యంత కీలకమని,ముఖ్యంగా ఆరోగ్యం,పరిశ్రమలు,రక్షణ,ఆటోమేషన్ మరియు స్మార్ట్ పరికరాల రంగాల్లో వీటి వినియోగం వేగంగా పెరుగుతోందని తెలిపారు.విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతికతల్లో నైపుణ్యం సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ,కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.నిర్మల దేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

– పోలీస్ అధికారులకు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు అత్యంత వేగంగా స్పందించాలని,పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.సోమవారం మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నకిలీ పత్రాలతో జరుగుతున్న భూ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెక్నాలజీని అడ్డం పెట్టుకుని సామాన్యులను దోచుకునే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు.కుటుంబ కలహాలు,అధిక వడ్డీ వేధింపులు,ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ కొన్ని ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి,కేసుల పురోగతిని సమీక్షించారు.న్యాయం కోసం పోలీస్ స్టేషనుకు వచ్చే సామాన్యుడికి భరోసా కల్పించాలని,చట్టపరిధిలో విచారణ పూర్తి చేసి,తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు.బాధితులకుఅండగా ఉంటూ, జిల్లాలో శాంతిభద్రతలపరిరక్షణకు ప్రతి ఒక్క అధికారిఅంకితభావంతోపనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోట్రాఫిక్ ఎస్ఐ గాయత్రి పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** : కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 161 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్అధికారులతోప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలుజారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) కె. ప్రకాష్ బాబు , మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి,పాల్గొన్నారు.

# ఎన్సిసి ఆధ్వర్యంలో సైబర్ భద్రతపై అవగాహన

ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్




**చిట్వేలి మేజర్‌న్యూస్** : తిరుపతి జిల్లా, చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్, ఆధ్వర్యంలో డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఎన్సిసి క్యాడెట్లకు శిక్షణలో భాగంగా సైబర్ మరియు మొబైల్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై క్యాడెట్లకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్‌లను సురక్షితంగా వినియోగించుకోవడం, బలమైన పాస్‌వర్డ్లు ఉపయోగించడం, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్యాడెట్లకు సైబర్ నేరాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, తో కలిసి క్యాడెట్లు సైబర్ మోసాల నుంచి ప్రజలను రక్షించేందుకు అవగాహన ప్రతిజ్ఞ చేశామన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకత, సామాజిక బాధ్యత అభినందనీయం

– ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థులు వివిధఅంశాలపై తమ ఆలోచన, అభిప్రాయాలను స్పష్టమైన వైఖరి ప్రదర్శించి ప్రజెంటేషన్ ఇచ్చిన విధానం..వీరి సృజనాత్మకత, సామాజిక బాధ్యత భవం ఎంతో అభినందనీయం అని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఇటివల కడప నగరంలోనిజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన సేవలు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయయువతవిధానముసాయిదా రూపకల్పన కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీకిచెందిన విద్యార్థులు పాల్గొన్నారు. యువ, నాయకత్వం, జాతీయ అభివృద్ధికి యువత భాగస్వామ్యం, డిజిటల్ మౌలిక వసతులు, జాతీయ విద్యా విధానం, విద్యా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి స్వచ్ఛంద సేవలు, మానవుల ఆరోగ్యం, పర్యావరణం తదితర అంశాలపై మాట్లాడారు. వీరి పట్ల డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, పర్చేసింగ్ విభాగం అధికారి మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి గుడి అక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతి పరిధిలోని గంగమిట్ట గ్రామంలో వెలసిన మారేమ్మ దేవత ఆలయ స్థలం గత 40 సంవత్సరాల నుండి అమ్మవారి జాతర జరుగు ప్రదేశం,ఈ ప్రదేశంను గతంలో ఆక్రమించి గోడ నిర్మించారు అని కూటమి నాయకులు తహశీల్దార్ కు అర్జి ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజల పోరాటం తో అప్పుడు అధికారులు తొలగించారు ఇప్పుడు మళ్ళి ఆ ఆలయ స్థలాన్ని మళ్ళీ అక్రమించుటకు ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ఈ విషయంపై దేవాలయ స్థలాన్ని అక్రమిస్తున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకొని అక్రమంగా చెయించుకున్న డాక్యుమెంట్ రద్దు చెయ్యమని జనసేన పార్టీ నాయకుడు కొట్టే శ్రీహరి, బిజెపి మండల అధ్యక్షుడు అదినారయణ నాగిరెడ్డిపల్లె గ్రామలు నందలూరు మండల తహశీల్దార్ అమరేశ్వరి కి అర్జి అందజేయడం జరిగింది.

## భూ సమమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్‌లు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను మరింత సమగ్రంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు.సోమవారం తహసిల్దార్ వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో ఖాజీపేట లో రెవెన్యూ క్లినిక్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కడప రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) జాన్ ఇర్విన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలపై మొత్తం 23 అర్జీలను ఆర్డీఓకు సమర్పించారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీఓ జాన్ ఇర్విన్ భరోసా ఇచ్చారు. ఈ సదస్సులో మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల సమస్యలపై అవగాహన తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు తాహసిల్దార్ శ్రీవాణి, చెన్నూరు తహసిల్దార్ సరస్వతి, కడప డిప్యూటీ తాహసిల్దార్ శివారెడ్డి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుంపలగట్టు అంగన్వాడీ కార్యకర్త గంగావతికి ఘన సన్మానం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం దుంపలగట్టు అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్త జంపన గంగావతిని రైతు సేవా సమితి నాయకత్వం ఘనంగా సన్మానించింది.చిన్నపిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పిస్తూ వృత్తి బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించినందుకు గాను గంగావతికి ఈనెల 26న భారతదేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రిచే ప్రశంసాపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దుంపలగట్టు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏ.వి. రమణ ఆధ్వర్యంలో గంగావతినిశాలువాతో సత్కరించి గౌరవించారు. భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని రమణ ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో రైతుసేవాసమితి నాయకులు కానగూడూరు రామ్మోహన్, ఏ.పీ. సుబ్బరాయుడు, అమ్మ సేవా సమితి శంకర్ పాల్గొన్నారు

## ప్రొద్దుటూరులో గోశాలకు తగిన స్థలం ఏర్పాటు చేయాలి

### తహసీల్దార్‌కు గో సేవకుల వినతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరులో గోశాలకు తగిన స్థలం ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు గో సంరక్షణ సమితి అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, బిజేపి ప్రొద్దుటూరు అర్బన్ 1 పట్టణాధ్యక్షులు నరేంద్ర రావ్ కోరారు. సోమవారం వారు ఈ విషయమై తహసీల్దార్ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో చాలా ఆవులు రోడ్ల పైన తిరుగుతున్నాయని, వాటికి సరైన ఆహార వ్యవస్థ లేక, సరైన వైద్యం అందక అదేవిధంగా కాలువల్లో పడుతూ ట్రాఫిక్ సమస్యను ఇబ్బంది పెడుతూ చాలాచోట్ల ఆవులు చనిపోతున్న పట్టించుకునే నాధుడు లేరని వివరించారు. గోవులు ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా వీధుల గుండా తిరుగుతూ ప్రజలను కూడా ఇబ్బంది పెడుతున్నాయని చాలా కంప్లైంట్స్ మున్సిపాలిటీకి మరియు పోలీస్ స్టేషన్ వారికి రావడం జరిగిందని తెలిపారు. దానికి ఒక పరిష్కార విధంగా అడుగులు వేస్తూ తమకు గోశాలకు తగిన స్థలం ఏర్పాటు చేస్తే పొద్దుటూరు లో ఉన్న ఆవులను అన్ని ఆ గోశాలకు చేర్చి అక్కడ కొంతమందిని గో సంరక్షకులను మరియు గో అభిమానులను ఏర్పాటు చేసి వాటిని జాగ్రత్తగా చూసుకుంటామని వివరించారు. పొద్దుటూరు గో సంరక్షణ అధ్యక్షుడు శివ నాగిరెడ్డి గో సేవకులు గో అభిమానులు అందరి సహకారంతో గోశాల నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవకులు, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## చింతకుంట వెంకటలక్షుమ్మ నేత్రదానం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం మైత్రి లే అవుట్ లోని చింతకుంట వెంకట లక్షుమ్మ (95 సంవత్సరాలు) సోమవారం మరణించడం తో ఆమె కుమారులు రంగారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కోడళ్ళు అమ్మణ్ణి, తులసి, మనవడు కుశల్ కుమార్ రెడ్డి, మనవరాళ్లు బిందు,శ్రావణి, పులివెందుల దేవాలయాల కమిటీ చైర్మన్ సుధీకర్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తో కలసి మృతురాలి గృహం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసుతో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 కి సమాచారం అందించినట్లు అయితే ఒక వ్యక్తి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇస్తూ, మనిషి మరణించిన ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం ఒక్క నేత్రదానం మాత్రమే కావున ప్రతి కుటుంబం నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చి అంధ రహిత సమాజం కోసం పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు,సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## రజకుల ఆరాధ్య దైవం మడివాల మాచయ్య దేవ జయంతి

### టమోటా మార్కెట్ యార్డ్ వద్ద పేదలకు పెద్దఎత్తున అన్నదానం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం,స్థానిక నీరుగుట్టువారిపల్లి మార్కెట్ యార్డ్ ఎదుట రజకుల కుల ఆరాధ్యదైవం మడివాల మాచయ్య దేవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.రజక సంఘం నాయకులు ముదిమడుగు రామ్మూర్తి మరియు కలిచర్ల రామ్మూర్తిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రజక సంఘాల ఉపాధ్యక్షులు టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హాజరయ్యారు. ఇందులో భాగంగా రజకుల కులదైవమైన మడివాల మాచయ్య దేవా చిత్రటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వందలాది మంది పేదలకు పెద్దఎత్తున అన్నదానకార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ రజకుల కులదైవమైన మడివాల మాచయ్య దేవా జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి తరలి వచ్చిన కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం తమ కుల ఆరాధ్య దైవం జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వ హించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రజకులంతా ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1వతేదీన మడివాల మాచయ్య జయంతిని తెలుగు రాష్ట్రాల్లో జరుపుకోవడం జరుగుతుందని ,రజక సంఘాలు మడివాల మాచయ్యదేవను తమ ఆత్మగౌరవప్రతీకగాభావిస్తారన్నారు.మడివాల మాచయ్య కేవలం ఒక కులానికి పరిమితమైన వారు కాదని,సమాజంలోనిఅంటరానితనం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడని గుర్తు చేశారు. బట్టల మీద ఉన్న మురికిని మాత్రమే కాకుండా,మనుషులమనసుల్లోఉన్నఅజ్ఞానాన్ని, అహంకారాన్నికడిగివేయాలని ఆయన ప్రబోధించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఆంజనేయులు, రెడ్డెప్ప, రమేష్,కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రామాంజులు,వెంకటరమణ,శ్రీకాంత్,రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అనిల్ సంఘాల్ బదిలీ

- ధర్మ సంరక్షణ చేయడం అనిల్ సింఘాల్ చేసిన నేరమా..?
- వైసీపీ ఎస్.ఈ.సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా

**కమలాపురం మేజర్ న్యూస్ :** కల్తీనెయ్యి ఆరోపణలో సిట్ అధికార యంత్రాంగానికి వాస్తవికత నిజా నిజాలు కు సహకరించి ధర్మసంరక్షణనుకాపాడిన టీటీడీ కార్యనిర్వాహణాధికారి అనిల్ సింఘాల్ ఆకస్మిక బదిలీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధకు నిదర్శనమని వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు కాశీబట్ల సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా చేసారు.కమలాపురంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు .పవిత్రమన తిరుమలలో కల్తీ నెయ్యి ఆరోపణలలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సి.బి.ఐ సిట్ పూర్తి వాస్తవికతను బయటపెట్టిన విషయాన్ని జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వం తమ అసమర్థతను చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి అధికారులను బలి పశువులను చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో లడ్డు తయారీ కీ వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలప



లేదని సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికతొ జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వ పాలకులు తమ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోతోందని సమర్థుడైన అనిల్ సింఘాల్ ను బదిలీ చేయడంగమనిస్తేకేవలంవైసీపీ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద బురద చల్లడానికి ,రచించిన ప్రణాళిక లాగా అర్థమవుతోందని దుయ్యబట్టారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 2014 నుంచి 2019 వరకు టీటీడీ ఈవోగా అనిల్‌సింఘాల్ చేసిన సేవలకు మెచ్చుకొని మరలా అధికారంలోకి వచ్చాక ఆయననే టీటీడీ ఈవో గా నియమించుకున్న విషయం అధికార పార్టీ మర్చిపోయినట్లు ఉందన్నారు.కల్తీ నెయ్యి ఆరోపణలలో కూటమి ప్రభుత్వ అసమర్థ నియమాలకు అనిల్ సింఘాల్ సహకరించలేదన్న దురుద్దేశంతోబదిలీ చేయడంకూటమి పాలకుల చేతకానితనమన్నారు. అనిల్ సింఘాల్ బదిలీతో రాష్ట్ర ప్రభుత్వం కల్తీ నెయ్యి ఆరోపణలలో తప్పు చేసినట్లు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై అనవసరంగా నిందలు వేసినట్లు ఒప్పుకున్నట్లేనన్నారు.ఈ విషయంలో ఇప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చైతన్యవంతులై కూటమి ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోస్తున్నారన్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పాలకులు దేవుని విషయంలో రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

# కాపునేత అంటే అంబటి ఒక్కరే కాదు

■ గతంలో పవన్ కళ్యాణ్‌పై దూసింనప్పుడు..అప్పుడు ఎక్కడున్నారు..ఆ నేతలు ■ నిజమైన కాపు నేత అంటే పవన్ కళ్యాణ్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కాపు నేత అంటే అంబటి రాంబాబు ఒక్కరే కాదని.. ఈ విషయాన్ని వైసిపిలో ఉంటూ తాము కాపు నేతలంటూ చెప్పుకునే వాళ్లు గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్రఅన్నారు.సోమవారంస్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి కి చెందిన అంబటి రాంబాబు గురించి వేంపల్లెకు చెందిన కొందరు కాపునేతలు మాట్లాడడం శోచనీయమన్నారు. కాపు నేతలకు కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరుగుతుందని, కాపుల ఎదుగుదలకు జీర్ణించుకో లేక పోతుందని చెప్పడం అవాస్తవం అన్నారు. అలాగే ముద్రగడ్డ పద్మానాభరెడ్డి గురించి కూడా తెరపైకి తెచ్చారని, గతంలో పవన్ కళ్యాణ్ ని ఓడించకపోతే తన పేరును మార్చుకుంటా! అని చెప్పి ముద్రగడ్డ పద్మానాభరెడ్డి అని పేరు మార్చుకోవడం జరిగిం దన్నారు. అంతేకాకుండా గత వైకాపా ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ మీద, ఆయన కుటుంబ సభ్యులపైన అసభ్య కరంగా మాట్లాడినప్పుడు.. అప్పుడు ఎక్కడున్నారు ఆ కాపు నేతలు అని ప్రశ్నించారు. కాపునేత అంటే కేవలం అంబటి రాంబాబు మాత్రమే కాదని, పవన్ కళ్యాణ్ కూడా కాపునేత అని అన్నారు. నిజమైన కాపు నేత పవన్ కళ్యాణ్ అని, కాపులంతా ఆయన వెంటే నడుస్తారన్నారు. అంబటి రాంబాబు ఉద్యమ నేత కాదని, కేవలం పవన్ కళ్యాణ్ ని విమర్శించేందుకే ఆయననుఉద్యమనేతగావైఎస్ఆర్సీపి అభివర్ణిస్తుందన్నారు. ఇలాంటి వారిని ఆ పార్టీ పెంచి పోషిస్తోందన్నారు. తిరుమల కల్తీ లడ్డు విషయంపై మభ్యపెట్టెందుకు, దారి మళ్లించేందుకు అంబంటి రాంబాబు వంటి వారిని బలిపశువు చేశారే తప్ప మరోకటి లేదన్నారు. గత 40 ఏళ్ల పైబడి సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి, నిత్యం రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏపి సిఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ కాపునేతలు ఏలా సమర్థిస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు ఎడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, కాపునేతలు గాలిహరిప్రసాద్, పిపి చెంద్రాయుడు, కంతూరి వెంకటేష్, మల్లికార్జున, వేమయ్య, ఎడాల నాగార్జున, నామా శ్రీనివాసులు, పసుపులేటి నాగరాజా, కలమళ్ల ప్రసాద్, వేమనారాయణ, సోము దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ సేల్ టాక్స్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డిసిటిఓ గీతావాణి విజిలెన్స్ సిఐ శివన్న విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ పులివెందుల పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న గురు బాలాజీ ఎరువుల దుకాణంలోని తనిఖీలు నిర్వహించారు సందర్భంగా వారు ఎరువుల దుకాణం లోని తనిఖీల్లో భాగంగా జీఎస్టీ నందు ఎరువుల గోడౌన్ జతచేయనికారణంగాఅందులోనిలువఉంచిన ఎరువులు అమ్మకం తాత్కాల్కంగా నిలుపుదల చేశామన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులకు సంబంధించి బిల్లులు కూడా అందుబాటులో ఉండాలన్నారు ఎరువులు ఇచ్చేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మిరవణి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో సోమవారం సందర్భంగా సాయంత్రం దేవ స్థానము వారిచే స్వామి అమ్మవార్ల మిరవణి ఆలయం లోపల ఆలయ చైర్మన్ వంగల నారా యణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తాదులందరూ స్వామి వారి యొక్క సేవలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహమును పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

■ సిఎం చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారు ■ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** శ్రీవారి లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని ఎన్డిడిబి ఎన్డిఆర్ఐ నివేదిక తేల్చినా,ఫ్లెక్సీలు కట్టి వైయస్ ఆర్‌సీపీపై తప్పుడు ప్రచారం చేస్తారా,ఇది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శిం చారు.సిఎం చంద్రబాబునాయుడు నియంతలా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్నిఅపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పవిత్రమైన తిరుమల,తిరుపతి ప్రసాదం కల్తీ విషయం,రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరుతూ నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో మదనపల్లె టూ టౌన్ పోలీసులకు వైసిపి నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ సిపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించమని అంబటి రాంబాబు అడిగితే దాడులు,హత్యాయత్నం చేయిస్తారా ఏపీలో ప్రజాస్వామ్య రాజ్యం నడుస్తోందా అని ప్రశ్నించారు.డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు ఇలాంటి చర్యలకు దిగితున్నారని ఆరోపించారు.ప్రజలను భయభ్రాంతు లకు గురి చేసి,రాక్షస పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోంది.బిసి నాయకుడు జోగి రమేష్ ను సైతం ఇబ్బందులు పెడుతున్నారు.బీహార్ రాష్ట్రాన్ని మించి అరాచకాలు జరుగుతున్నాయని,దేశం మొత్తం ఆంధ్ర రాష్ట్ర వైపు చూస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇన్నిరోజులుప్రశాంతంగావున్న రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంఅలజడిసృష్టించడం శోచనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,వైసీపీ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ తుర్లు ఆనంద్ యాదవ్,మున్సిపల్‌చైర్‌పర్సన్ వి.మనుజా రెడ్డి, నాగరాజరెడ్డి,మహేష్‌కొత్తవారిపల్లె,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,సురేంద్ర,విఎస్ రెడ్డి,రాజేంద్ర, ఇర్ఫాన్ షేక్,ఖాజాకౌన్సిలర్,యూనస్,మధు,మహేష్ గ్రానైట్,శారదా రెడ్డి,నాగమణి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఒంటిమిట్ట తహశీల్దార్ దామోదర్ రెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** ఒంటిమిట్టలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి తహశీల్దార్ దామోదర్ రెడ్డికి వినతులు వెల్లువత్తాయి. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. ఈరోజు భూ సమస్యలపై 8 వినతి పత్రాలు అందాయని, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తహశీల్దార్ దామోదర్ రెడ్డి తెలిపారు.

# బీసీ లు అంటే కూటమి ప్రభుత్వానికి అంత అలుసు ఎందుకు

– కూటమి నాయకులు బీసీలపై దాడులు చేయడం పిరికిపంద చర్య – వైసీపీ బిసి నేతలు



**పులివెందుల మేజర్ న్యూస్:** బలహీన వర్గాలకు చెందిన రాజకీయ నేత జోగి రమేష్, అంబటి రాంబాబు ఇళ్లపై జరిగిన దాడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక, అనాగరిక, పాశవిక పాలనకు పరాకాష్టగా నిలుస్తున్నాయని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, వైఎస్ఆర్సిపి బీసీ అధ్యక్షుడుబాబా, జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి కనక, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసిపి బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, తాలూకా బీసీ సెల్ కన్వీనర్ చెన్నూరు కార్తీక్, బీసీ కార్యదర్శి చల్లా రమేష్, శ్రీరాములు, లు అన్నారు. సోమవారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోగి రమేష్ ఇంటిపై రాడ్లు కట్టెలు తీసుకొని ఇంటిలో మహిళలు ఉన్నారని కూడా చూడకుండా దాడి చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. బీసీల ప్రభుత్వమని చెప్పుకునే కూటమి నాయకులు బీసీలపైనే దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంప్రజాస్వామ్య విలువలను పూర్తిగాతుంగలోతొక్కుతూ, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడమే పనిగా పెట్టుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.మాజీ మంత్రుల నివాసాలపై దాడులు చేయడం ద్వారా అధికార దుర్వినియోగం ఎంత దారుణ స్థాయికి చేరిందో స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు.శాంతియుత రాజకీయ వాతావరణాన్ని భగ్నం చేస్తూ, భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ తేవడం అన్నారు. కూటమినేతల వ్యాఖ్యలకు చర్యలకు రాబోయే కాలంలో ప్రతి చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ దాడులకు నైతిక బాధ్యత వహించాల్సింది ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ లే అన్నారు. వారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ద్వేషపూరిత రాజకీయాలే ఇటువంటి హింసాత్మక చర్యలకుకారణమవుతున్నాయి అన్నారు.ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయడం ద్వారా తిరుమల లడ్డూ వివాదం పై సిబిఐ ఇచ్చిన రిపోర్ట్‌పై ప్రజల దృష్టిని మళ్లించాలనే కుట్ర జరుగుతోంది జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులను ప్రజల గమనిస్తూనే ఉన్నారన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని, పాలకులు చట్టాన్ని కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే వారికి తొత్తులుగా వ్యవహరించడం ఏమిటని వారి ప్రశ్నించారు.ఈ ఘటనపై వెంటనే నిష్పక్షపాత విచారణ జరిపి, దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం కాదు, ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన పాలన అని పాలకులు గుర్తించాలి వారు తెలిపారు.ప్రతిపక్ష నాయకులకు, మాజీ మంత్రులకు రాష్ట్ర సమస్యల పై , పాలన లోపాల గురించి మాట్లాడే హక్కుప్రజలకు తెలిపే బాధ్యత ను కూడా కాలరాయాలని చూడటం మీ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# బాధ్యతలు స్వీకరించిన ప్రొద్దుటూరు 1 టౌన్ సీఐగా కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు 1 టౌన్ సీఐగా కొండారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ శ్రీరామ్ ను అధికారులు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సీఐ టీవీ కొండారెడ్డి ఈ రోజు 1 టౌన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమాల నివారణకు కృషి చేస్తానని తెలిపారు.

# మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం

– విలువైన సూచనలు అందజేసిన పూర్వపు విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అయిన సాయిచరణ్ రెడ్డి,సీనియర్ ఇంజనీర్,ఎల్‌అండ్‌టిటెక్నాలజీ సర్వీసెస్, బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమలో ప్రస్తుతం జరిగే తాజా పరిస్థితులు,ఆధునిక ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ సాంకేతికతల ద్వారా వచ్చే అవకాశాలు, వాటిని ప్రాక్టికల్ ప్రాజెక్టులుగా ఎలా రూపకల్పన చేస్తారనేఅంశాలపై వివరించారు. ప్రత్యక్ష ప్రాజెక్టుల డెమోన్స్ట్రేషన్ల ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం,సమస్యల పరిష్కారం చేయడం వంటి నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులను భవిష్యత్ కెరీర్ ,పరిశోధనస్టార్టప్ అవకాశాల కోసం ప్రేరేపిస్తూ, పరిశ్రమ– విద్యా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గేట్ పరీక్షా ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ఎంటెక్,ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ + పీహెచ్‌డీల్లో ప్రవేశాలతోపాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్ యూ) ఎంట్రీ లెవల్లో ఇంజనీర్ ఉద్యోగాలకు సైతం గేట్ స్కోర్ ప్రామాణికంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్‌పవన్‌కుమార్,మేనేజర్–ఇంటర్నేషనల్ రిలేషన్స్‌యూ. విజయలక్ష్మి,అల్యూమినిరిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి. నాగాశ్వేత,కో–ఆర్డినేటర్ ఎం. వెంకటేష్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి అండగా



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని తెలుగు దేశం పార్టీ మైనార్టీ నాయకులు నూరి తెలిపారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు మట్టి మసీదు వీధి లో నివాసం ఉన్న టీడీపీ కార్యకర్త సయ్యద్ ఖాసిం (మూగ వాడు) ఒక నెల కిందట మరణించడం జరిగింది. మరణించిన కేవలము నెల రోజుల వ్యవధిలో నే ఆతని భార్య సయ్యద్ సల్మాకి మంజూరు అయిన వితంతు పింఛను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూరి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నూరి తో పాటు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నాయకులకు శిక్షణ తరగతులు

విజయవాడ పార్టీ కార్యాలయంలో చిట్వేలి నేతలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్** ; చిట్వేలి మండలం నుండి టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, పలు మండలాలకు చెందిన అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ శిక్షణా తరగతులకు హాజరయ్యారు. సోమవారం, విజయవాడ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో టిడిపి శిక్షణ తరగతులు నిర్వహించారు. తరగతులు నిర్వహించేందుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆంధ్రప్రదేశ్ ఖాది బోర్డు చైర్మన్ కేకే చౌదరి, మాజీ ఎమ్మెల్సీ షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ విధానాలపై శిక్షణ అందించారు. చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, మాట్లాడుతూ పార్టీ విధానాలపై పార్టీ తీసుకుంటున్న నియమ నిబంధనల ప్రకారం దిశా నిర్దేశం చేయడంజరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీకి అండ దండ కార్యకర్త అన్న విషయాన్ని గుర్తించుకోవాలని శిక్షణా తరగతుల్లో తెలుగుదేశం పార్టీ విధివిధానాలు అనుసరించి ప్రజా సేవలో ఉండేలా సూచనలు అందజేశారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ఏ విధంగా కృషి చేయాలి వాటి విధానాలుఏంటిఅన్న వాటిపై క్షుణ్ణంగా వివరించారని ఆయన తెలియజేశారు. పార్టీ నిబంధనల ప్రకారం నడవడం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ శిక్షణా తరగతుల ద్వారా చాలా అనుభవాన్ని తెచ్చుకున్న ననివివరించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల టిడిపిఅధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కురసాల కన్నబాబుతో కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** కాకినాడలో ఆయన స్వగృహం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రిజనల్ కో–ఆర్డినేటర్ మాజీ మంత్రి కురసాల కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసి న వైయస్సార్‌కడపజిల్లా యువజన విభాగం జాయింట్‌సెక్రెటరీకుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డిశాలువాకప్పిఘనంగా సన్మానించారు.

# హెచ్‌ఆర్‌పిసి కడప జిల్లా ఎడ్యుకేషన్ సెల్ చైర్మన్‌గా ఎన్నికైన గురివిగారి వాసు



**నందలూరు మేజర్‌న్యూస్ :** హెచ్. ఆర్. పి. సి కడప జిల్లా ఎడ్యుకేషన్ సెల్ చైర్మన్‌గా గురివిగారి వాసును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గురివిగారి వాసు మాట్లాడుతూ "హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" కడప జిల్లా ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్‌గా నన్ను ఎన్నుకున్నందుకు మానవ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ తాళ్లూరి ప్రసనకుమార్‌కి , రాయలసీమ చైర్మన్ నెసే జాన్‌కి , జిల్లా అధ్యక్షులు ఐతీ. డేవిడ్ కళ్యాణ్ రాజ్ కి, రాయలసీమ క్రైమ్ అండ్ డ్రగ్స్ చైర్మన్ వీరబల్లి జయకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జిల్లాలో సంస్థ ఎదుగుదల కోసం అలాగే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకి చదువు యొక్క గొప్ప తనం సమాజంలో చదువు వల్ల అసమానతలు తొలగిపోతాయి అని, వారికి చదువే ఒక ఆయుధం అని, వారి పిల్లలకి అందవలసిన హక్కులని అందరూ పొందే విధంగా చేస్తానని, అలాగే జిల్లాలో నేను ఎడ్యుకే షనల్ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నాను నా పరిధిలో ఎక్కడైనా పాఠశాలలు, కళాశాలలో విద్యా ర్థులకు సమస్యలు ఉంటే అవి న్యాయ బద్ధంగా ఉంటే మా వద్దకు తీసుకొని వస్తే వారికి హెచ్. ఆర్. పి. సి తరపున మేము అండగా ఉండి న్యాయం జరిగేలా చేస్తాము అని ఈ సందర్భంగా తెలి యజేస్తున్నాను అన్నారు. ఈకార్యక్రమంలోరాచూరి మురళి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు మరియు జనసేన నాయకులు అరుణ్ పాండే, బన్నీ, హర్ష వర్ధన్, టీడీపీ నాయకులు సుదర్శన్, నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు పత్రిక విలేకర్లు హాజరు అయ్యారు

# బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కడప నేత పుల్లావుల సుబ్బారావు




**కడప మేజర్‌న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పుల్లావుల సుబ్బారావుకు సముచిత స్థానం లభించిందన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజలతో మమేకమై ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ తనను ఈ కీలక కమిటీలో సభ్యునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నాకు బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని. కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తానని తెలిపారు..

# ఆ అనుబంధం కథ తేల్చండి

▪ బీసీఐకి కృష్ణా యూనివర్సిటీ ఫిర్యాదు ? ▪ మలుపు తిరిగిన అన్నమాచార్య లా కాలేజి వ్యవహారం

**రాజంపేట,మేజర్‌న్యూస్;**
బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) అధికారిక వెబ్‌సైట్‌లో అన్న మాచార్య యూనివర్సిటీ పేరు వినియోగానికి సంబంధించి, కృష్ణా యూనివర్సిటీ యాజమాన్యం అభ్యంతరంవ్యక్తంచేస్తూ బీసీఐకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తమ యూనివర్సిటీతో ఎలాంటి అను బంధం లేకపోయినా, అన్నమాచార్య యూనివర్సిటీ పేరు తమ పరిధిలో చూపడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అన్నమాచార్య యూనివర్సిటీకి కృష్ణా యూని వర్సిటీకి మధ్య అధికారిక అనుబంధం లేదన్న అంశాన్ని ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ బీసీఐ వెబ్‌సైట్‌లో తమ యూని వర్సిటీకి సంబంధించిన జాబితాలో అన్నమాచార్య యూని వర్సిటీపేరు కనిపించడం వల్ల గందరగోళం ఏర్పడిందన్నఅభిప్రాయంవ్యక్తమైందని సమాచారం. ఈ వ్యవహారంలో తమ యూనివర్సిటీ పేరు వినియోగించబడిన విధానంపై స్పష్టత ఇవ్వాలని, అలాగే ఆ వివరాలు ఎలా వెబ్‌సైట్‌లో చేరాయన్న అంశాన్ని పరిశీలించాలని కృష్ణా యూనివర్సిటీ యాజమాన్యం కోరినట్లు తెలుస్తోంది. ఇది పరిపాలనా పొరపాటా లేక మరేదైనా కారణమా అన్న దానిపై విచారణ జరపాలన్న అభ్యర్థన కూడా చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఈ అంశంపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గానీ, సంబంధిత యూనివర్సిటీల గానీ అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. అయితే ఈ ఫిర్యాదు నేపథ్యంలో విద్యా, న్యాయ వర్గాల్లో చర్చ మొదలైనట్లు తెలుస్తోంది. బీసీఐ నుంచి స్పందన వస్తే తదుపరి పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.



To
The Secretary,
Bar Council of India,
21, Rose Avenue Institutional Area,
Near Bal Bhavan,
New Delhi – 110002.

Respected Sir,

Sub: Requisition seeking information as to how and why "Annamacharya University" has been included under the Jurisdiction of Krishna University and further request for swift deletion of the said University from our University Jurisdiction on your official website as it has never been affiliated to our University – Reg.

******

We are aghast and surprised to notice from the display of your official website that "Annamacharya University" has been affiliated to our University, though the said University has never been affiliated to our University, nor our University has any relation with it. Hence, we genuinely assume that the name of "Annamacharya University" was displayed on your official website as affiliated to us either by inadvertence or due to fraud committed by an unknown person.

In view of above facts, we urge your esteemed authority to kindly remove the name of "Annamacharya University" from the list of law colleges affiliated to Krishna University on your official website and further inform us at the earliest as to how and why "Annamacharya University" was falsely shown as affiliated to our University on your official website in order to enable us to initiate necessary action at our end and for which we shall be highly grateful.

Thanking you Sir,

Date:
Place:

Yours sincerely,

# భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్;**
భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో సోమవారం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక అలంకారాలు నిర్వహించి భక్తులకు దర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు అమ్మవారి మహా మంగళ హారతి తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అమ్మవారి కైంకర్యాలు అలంకరణ ప్రధాన అర్చకులు మృత్యుంజయ స్వామి, నిర్వహించారు. చూడ ముచ్చటగాఅలంకరణనిర్వహిం చడంతో భక్తులుఅమ్మవారిదర్శనంతో పులకించిపోయారు. నమో భద్రకాళి అంటూ అమ్మవారి నామాన్ని పట్టించారు. ప్రతి రోజు విశేషపూజలు నిర్వహిస్తున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# అంబటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి : సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఒకప్పుడు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి తన స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిపై బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. రాజకీయాల్లో ఉండే విమర్శలు విధానాలపై ఉండాలని, కానీ వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యంచేయడమేననిస్పష్టంచేశారు. ప్రజా స్వామ్యంలో అభిప్రాయ స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఆ స్వేచ్ఛకు కూడా హద్దులు, విలువలు ఉండాలని సయ్యద్ మెహతాజ్ బేగం పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైననాయకులుసంస్కారబద్ధంగా మాట్లాడాల్సిన



బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని, అలాంటి బాధ్యతను విస్మరించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బట్టబయలుచేశాయనివిమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి,యువతకుఉపాధి,రైతులకుమేలు, మహిళలకు భద్రత వంటి అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్న సమయంలో, ఇటువంటి వ్యక్తిగత దూషణలతో రాజకీయలబ్ధిపొందాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై చేసిన అవమానం మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల మేధస్సుపై, ప్రజాస్వామ్య విలువలపై చేసిన దాడిగా ఆమె అభివర్ణించారు. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు ఇక సహించరని, రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని ఆమె హెచ్చరించారు. రాజకీయంగా ఎదురుదాడి చేయలేని వారు, విధానాలపై మాట్లాడే ధైర్యం లేని వారు మాత్రమే ఇలాంటి అసభ్య వ్యాఖ్యలకు దిగజారుతారని తీవ్రంగాఎండగట్టారు. అంబటి రాంబాబు వెంటనే తనవ్యాఖ్యలపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులోఅయినారాజకీయ హద్దులు, సంస్కారాలు పాటిస్తూ మాట్లాడాలని సయ్యద్ మెహతాజ్ బేగం డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు.

# సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రంగడు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయినా సోమవారం నాడు సింహ వాహనంపై భక్తులకు శ్రీదేవి, భూదేవి సమేతులైన శ్రీ రంగనాథ స్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు స్వామివారికి ప్రసాద పంపిణీ కార్యక్రమానికి తుపాకుల ప్రసాద్, సోమవారం ప్రసాద పంపిణీకి శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు కుటుంబ సభ్యులు సహకరించారు అని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో కె.వి.రమణ ఉబయదారులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాతన అక్కదేవతల గుడి వద్ద మళ్లీ తవ్వకాలు పూజలు



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులోని నూనె విత్తుల కర్మాగారం వెనుక భాగంలో గల అక్కదేవతల గుడి వెనుక శివలింగం వద్ద గుప్తానిధుల కొరకై గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిగినట్లు కొద్ది రోజుల క్రితం స్థానికులు గుర్తించారు. పురాతన గుడి అయినటువంటి అక్కదేవతలకు నిత్యం పూజలు చేస్తుండగా ఈ మధ్య కాలం లో ఈ గుడి పూజలకు నోచుకోలేదు ఇప్పుడు మళ్లీ అక్కడ తవ్వకాలతో పాటు రాత్రి సమయంలో ఏదో పూజలు చేస్తున్నట్లు తెలుస్తుంది. పురాతన గుడి అయిన ఈ గుడిలో నిత్యం పూజలతో పాటు నాగుపాము కూడా నిత్యం ఉంటుందని అయితే ఇప్పుడు ఈ అదృశ్యలను చూసినటువంటి చుట్టు పక్కల వారు భయాందోళనకు గురవుతున్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టి. చదిపిరాళ్లకు చెందిన పి.రాజు(20) చికిత్సపొందుతూమృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప – తాడిపత్రి ప్రధాన రహదారిలో రామచంద్రాపురం వద్ద ఆదివారం జరిగి రోడ్డు ప్రమాదంలోతీవ్రంగా గాయపడిన రాజును రిమ్స్‌కు తరలించారు పరిస్థితి విషమంగాఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు కుతరలించారు. అక్కడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కాగా మృతునికి తల్లిదండ్రులు గంగాధర్, నాగ సుబ్బమ్మతో పాటుఇద్దరు తమ్ముళు ఉన్నారు. రాజుమృతితోగ్రామంలోవిషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎమ్మెల్యే జహాపై అభిమానం చాటుకున్న చిప్పిలి ప్రజలు

**– టిడిపి నేత గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు – ప్రజలు,టిడిపి కార్యకర్తలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాపై చిప్పిలి ప్రజలు అంతులేని అభిమానం చూపించారు. ఆదివా ఓరం రాత్రి తెలుగుదేశం పార్టీ నాయకుడు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. అదేవిధంగా పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి,కేక్ కట్ చేసి, పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బీదం గురునాథ్ యాదవ్ ఏర్పాటు చేసిన అతిపెద్ద కటౌట్,పాలాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే కాకుండా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మాటతప్పని, మడమ తిప్పని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు ఆయన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు అడుగు జాడల్లో నడుస్తూ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. అహర్నిశలు ప్రజల శ్రేయస్సు,నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసే షాజహాన్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిప్పిలి ప్రజలు తనపై చూపుతున్న అభిమానానికి ఫిదా అయిపోయానన్నారు. వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన సోదర సమానుడైన గురునాథ్ యాదవ్ అంటే ప్రత్యేక అభిమానమన్నారు. పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంలో ఎప్పుడు ముందుంటారన్నారు. అంతే కాకుండా ఎన్నికల ప్రచార సమయంలో అతిపెద్ద టెంకాయలహారంతో ఘన స్వాగతం పలకడంతో పాటు కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఇంత మంది ప్రజల అభిమానమే తనను ముందుకు నడిపిస్తోందన్నారు. కోలాటాలు, పిల్లన గ్రోవిలు, సాంస్కృతిక కార్యక్రమాలతో చిప్పిలిలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ప్రజలు,పార్టీ కార్యకర్తలకు విందుభోజనం వడ్డించారు. ఈ వేడుకలలో గంగులప్ప, నయాజ్, ఖాదర్, కిరణ్, జనసేన బావాజాన్,నవీన్, రాజు,మల్లికార్జున,ప్రవీణ్,తాజు,గంగిరెడ్డి,వెంకటరమణ,చంద్రశేఖర్,నరసింహులు,సంఘమిత్ర దేవి,రాధ,జి.వినాయుడు,ఈశ్వర్ నాయుడు,కృష్ణప్ప (బెల్లం కిట్టన్న),శంకర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,రెడ్డి రాయల్,చల్లా చలపతి,రమేష్ రెడ్డి,రాటకొంట శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచండి

**– మాజీ ఇంఛార్జీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆదేశం**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న పార్క్‌లోని పరిసర ప్రాంతాల్లో శుభ్ర పరిచేందుకు పంచాయతీ సిబ్బందిని మాజీ ఇంఛార్జీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆదేశించారు. పార్క్ అపరిశుభ్రంగా ఉందని, కుటుంబ సభ్యులతో కలిసి పార్క్‌ని వీక్షించేందుకు అసౌకర్యకరంగా తయారైందని, వాకింగ్ చేసేందుకు కూడా ఇబ్బందిగా తలెత్తినట్లు కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సోమవారం ఆ పార్క్ ని సందర్శించి, యుద్ధ ప్రాతిపదికన శుభ్రతతో పాటు మరమ్మతుల పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సునిల్, నాయకులు దివాకర్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమక్షంలో ఎమ్మెల్యే జహా పుట్టినరోజు వేడుకలు

**– నాగూర్ వలి సారధ్యంలో మిన్నంటిన సంబరాలు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా జన్మదిన వేడుకలు ఆదివారం ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా భారీగా బాణాసంచా పేలుస్తూ శాసనసభ్యులకి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక నాయకుడు షాజహాన్‌బాషా అని కొనియాడారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసే అరుదైన నాయకుల కోవలోకి షాజహాన్ బాషా వస్తారని ప్రశంసించారు. బడుగు, బలహీన, మైనార్టీలు, అన్నివర్గాల వారి శ్రేయస్సుకి ప్రాధాన్యతనిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ఆయన ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారాలోకేష్‌బాబుస్ఫూర్తితోనియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులోఉన్నతపదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆర్టిసి1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# పశుపతి నాద ఆలయంలో మాఘమాస పూజలు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లిలోని గృహేశ్వరి పశుపతి నాద ఆలయంలో మాఘ మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భక్తులు పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. పరమశివుడికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే హరికథ గానం అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు.

# ఇండిగో విమాన సర్వీస్లు ప్రయాణంలో భద్రత ఉందా..?

ఎంపి మేడా రఘునాథరెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నందు ప్రశ్నోత్తరాల సమయంలో పౌర విమానయాన శాఖకు సంబందించిన మరియు పలు విషయాలపై ప్రస్తావించారు. ఇండిగో సంస్థ ఎదుర్కొంటున్నవిమాన అంతరాయాలపై డైరెక్టరేట్ జనరల్ అఫ్ సివిల్ ఏవియేషన్ తన విచారణను పూర్తి చేసిందా అని, భద్రతా నిబంధనలు,సిబ్బంది విధులు, విశ్రాంతి నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా విమానాయన సంస్థలకు ఏవైనా ఆదేశాలు కానీ దిద్దుబాటు చర్యలు జారీ చేయబడ్డాయా అని అదే విధంగా ప్రయాణికుల వాపసు మరియు పరిహారం నిర్ధారించడానికి తీసుకున్న చర్యలు మరియు రద్దీ సమయంలో విమానాల రాకపోకల స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలను తెలపాలని అడిగారు. లేహ్ లో ప్రారంభించబడిన భారతదేశం యొక్క మొట్ట మొదటి అనలాగ్ అంతరిక్ష మిషన్ లక్ష్యాలు మరియు ఆశించిన ఫలితాలు, భవిష్యత్ కార్యకలాపాల కోసం లక్ష్యంగా పెట్టుకొన్న నిర్దిష్ట సవాళ్ళతో సహా ఈ మిషన్ ప్రణాళిక మరియు అమలులో ఇస్రో, ఆకా స్పేస్ స్టూడియో మరియు విద్యాసంస్థలతో సహా భవిష్యత్ అంతరిక్ష మిషన్ల కోసం ఇలాంటి సహకారల కోసం ప్రణాళికలు ఏమైనా చేస్తున్నారా అని మరియు మానవ అంతరిక్షనౌకఅన్వేషణలో భారతదేశ సామర్ధ్యాలను పెంచగల పరిశోధన కార్యక్రమా లను ప్రభుత్వం గుర్తించిందా అని ఆలా అయితే పాటి వివరాలను తెలిపాలని కోరారు. ఈ ప్రశ్నలకు గానూ పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మురళీధర్ మరియు పర్సనల్, పబ్లిక్ ఫిర్యాదులు &పెన్షన్ల మంత్రిత్వ శాఖ మరియు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ జితేంద్ర సింగ్ లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వడం జరిగింది.

# బాలయపల్లెలో పెన్షన్ పంపిణీ



**కాశినాయన మేజర్‌న్యూస్ :** మండలంలోని బాలాయపల్లి గ్రామంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల మిగిలిన పెన్షన్ లు. ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి పెన్షన్ పంపిణీ చేసే సర్వేర్, నవదీప్, వెటర్నటి సిబ్బంది, చంద్రశేఖర్ మాట్లాడుతూ , 60 సంవత్సరాలు వయస్సు మళ్ళిన వారికి ఎన్టీఆర్ భరోసా కింద ప్రతి నెలా సరియిన సమయంలో పెన్షన్ పంపిణీ చేస్తున్నా మని వారుఅన్నారు. మొదటిరోజు, రెండో రోజు, అనివార్య కారణాల వల్ల పెన్షన్ ఈ నెలలో తీసుకోని వారికి రేపు నెలలో రెండు నెలలది కలిపి ఇస్తారని వారుతెలిపారు. అలాగేమంచాలలోఉన్నటువంటి వారికి ఫేస్ యాపు ఫింగర్ ప్రింట్స్‌పడుట లేదు. ఇలాంటి వారికి పెన్షనర్ లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చినట్లయితే పెన్షన్‌ఇచ్చుటకుసులువుగా ఉంటుందని తెలిపారు. ఈ నెలలో ఇంటిదగ్గర, ఊర్లో లేని వారికి రేపు నెలలో పెన్షన్ పంపిణీ జరుగుతుందని తెలిపారు.

# కోళ్లబైలులో యథేచ్చగా ప్రభుత్వ భూమి కబ్జా

– చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు – చర్యలు చేపట్టాలన్న కలెక్టరుకి బహుజన యువసేన వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** యథేచ్చగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చదును చేసి ప్లాట్లుగా విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారంటూ బహుజనసేన యువసేన నాయకుడు పునీత్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరుని కలిసి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ మదనపల్లె మండలం,కోళ్ల బైలు పంచాయతీలోని సర్వే నంబర్ 629/2లో స్థానికంగా ఉన్న రామ్మూర్తి నాయుడు అనే వ్యక్తికి ప్రభుత్వం 2005లో 3.38 ఎకరాల భూమిని డీకేటి పట్టా ఇచ్చిందన్నారు. అయితే పునః పరిశీలనలో అతడిని అనర్హుడిగా తేల్చి 2006లో తిరిగి ఆ భూమి పట్టాను క్యాన్సిల్ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రామ్మూర్తి నాయుడు 2017లో ప్రభుత్వం గతంలో తనకు ఇచ్చి పట్టా ఇచ్చి క్యాన్సిల్ చేసిన భూమిపై కోర్టుకు వెళ్లాడు. ఈ కేసు ఇంకా కోర్టులో పెండింగులో ఉండగానే భూమిని చదును చేసి,ప్లాట్లు విక్రయించి ఆక్రమణలకు పాల్పడుతూ కోట్ల ఆస్తి ఆర్జిస్తున్నాడని ఆరోపించారు. ఇంత పెద్దస్థాయిలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి వెంటనే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల నుంచి కాపాడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ మనోజ్ రెడ్డి ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఏ విభాగానికి సంబంధించిన సమస్యలు అయిన ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ మరియు రోడ్స్ సంబంధిత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి, వీలు అయినంత త్వరగా సమస్య పరిస్కారం అయ్యేలా చూస్తామనికమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , ఎస్‌ఈ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శైలజ , హెల్త్ ఆఫీసర్ రమేష్, అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# అంబోతు అంబంటి బెషరతుగా క్షమాపణ చెప్పాలి

– తెలుగుదేశం పార్టీ కడప నగర కమిటీ ఉపాధ్యక్షుడు పసుపులేటి గౌతం కుమార్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై పరుష పదజాలం వాడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఆయన మాటలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ కడప నగర ఉపాధ్యక్షుడు పసుపులేటి గౌతమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నారా చంద్రబాబునాయుడు ని దూషిస్తే మిగతా టిడిపి వారంతా భయపడతారని వైసీపీ నేతలు భ్రమపడుతున్నారన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు సతీమణిని నిండు అసెంబ్లీలో దూషించిన వైసీపీ కి ప్రజలు 2024 జరిగిన ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి మారలేదు అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. అంబోతు అంబటి భేషరతుగా క్షమాపణ చెప్పాలని పసుపులేటి గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు జగన్ రెడ్డి అంబాటి రాంబాబును పార్టీ సస్పెండ్ చేసి తన సైకో సంస్కారాన్ని కాపాడుకోవాలన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాల వల్ల రాబోవు రోజుల్లో ప్రజలు ఆ పార్టీని సమాధి చేయడం ఖాయమని కడప తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఉపాధ్యక్షుడు పసుపులేటి గౌతం కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయ కుంట 11 వ డివిజన్ ఇంచార్జ్ జి శ్రీనివాసరాజు, 218 బూత్ కన్వీనర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు వృధాపోతున్న నిర్లక్ష్యం

– ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** పట్టణంలోనీ ప్రధానమైన మెయిన్ బజార్ నడిరోడ్డుపై త్రాగునీరు వృధాగా పోతున్న స్థానిక పంచాయతీ అధికారులు స్పందించక పోవడం పూర్తి నిర్లక్ష్య వైఖరి అని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా త్రాగునీరు సరఫరా చేసే గంతలవాళ్లు వద్ద శుభ్రపరిచేందుకు ఇఓకు వినతిపత్రం అందజేసిన.. వీటిపై చర్యలు తీసుకోక పోవడం శోచనీయం అన్నారు. అలాగే గత కొన్ని రోజుల నుంచి మెయిన్ బజార్ నడిరోడ్డుపై గంతల వాళ్ వద్ద నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, అయినప్పటికీ వీటి నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకులేదని వాపోయారు. ఇంత నిర్లక్ష్యంగా పాలన వ్యవస్థ నడుస్తోందో అర్థం చేసుకోవచ్చున్నారు.



# ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థలకు సన్నద్ధం కావాలి

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థలకు సన్నద్ధం కావాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఎస్.కె.ఎస్.సి డిగ్రీ కళాశాలలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోని నాయకులతో, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి నుండి ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు, సంక్షేమం ప్రతి వార్డులోని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని తెలియజేశారు. ప్రతి వార్డులోని సమస్యలను ప్రజల దగ్గరికి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చులపుల్లయ్య,రాష్ట్రషేక్‌వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టీడీపీపట్టణఅధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మున్సిపల్‌కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,నందమూరిఅభిమానులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి...

### సిఐటియు డిమాండ్

రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మున్సిపల్ పనిచేసినటువంటి పారిశుద్ధ కార్మికులు కోవిడ్ 19 పనిచేసినటువంటి 14 మంది కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదు ఇక్కడ ఇచ్చే పరిస్థితి లేదు కాబట్టే సోమవారం సబ్ కలెక్టర్ దగ్గరికి వచ్చి నిరసన వ్యక్తం చేసి ఏ ఏ ఓ శ్రీధర్ బాబు కి వినతి పత్రం సమర్పించారు సిఐటియు నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలు పనిచేసినటువంటి కార్మికులందరూ కూడా సబ్బులు నూనె చెప్పులు ఇవి కూడా ఇవ్వడం లేదు వీటన్నిటి పైన వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి ప్రసాదు ఎం.వి రమణ సి కోనయ్య రత్నయ్య శ్రీ నరసింహులు బి నర్సయ్య టి సుబ్రమణ్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4న మదనపల్లెకు ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రాక

### - ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్.కె బాషా పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఈ నెల 4వ తేది మదనపల్లెకు విచ్చేస్తున్నారని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా పిలుపునిచ్చారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఈనెల 4,5వ తేదీలలో ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా మదనపల్లె మండలం కాశీరావుపేటలో సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు పాల్గొంటారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.అనంతరం రాత్రికి మదనపల్లెలోనే రాత్రి బసచేస్తారని,తిరిగి 5వ తేదీ పుంగనూరు,పీలేరు మీదుగా తిరుపతికి చేరుకుంటారని చెప్పారు.గ్రామాల్లో రైతులు,రైతు కూలీల వలసలు నివారణకు,కూలీల హక్కుగా ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను అన్నమయ్య జిల్లాలో నిర్వహించడం జరుగుతోందన్నారు.కావున పార్టీ కుటుంబ సభ్యులతో పాటు జిల్లాలోని ఉపాధి హామీ లబ్దిదారులు,కూలీలు,ప్రజలను భాగస్వాములు చేయాలని కోరారు.

## అంబటినీ వ్యక్తిగత తప్పులను కులానికి రుద్దడం మూర్ఖపు ఆలోచన

### - పసుపులేటి ప్రవీణ్ కుమార్ సింగిల్ విండో అధ్యక్షులు



నందలూరు మేజర్ న్యూస్: ఓ అంబటి రాంబాబు , నేను లాయర్ను ఎమ్మెల్యేను మంత్రిగా పనిచేశాను మరియు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది అని చెప్పుకుంటూ కనీసం ఇంగిత జ్ఞానం లేని వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి పై నీవు మాట్లాడటం దానిని మహిళలు,తెలుగుదేశం కార్యకర్తలు, సభ్య సమాజం నిన్ను చిత్కరించుకోవడం చూసి ఏమి చేయాలో దిక్కు తెలియక, దీనికి ఏమైనా అంటే కులాన్ని ఆసరా చేసుకుని కులం పేరుతో అందరిని రెచ్చగొట్టి, నీ వ్యాఖ్యలు సమర్ధించుకునే ప్రయత్నం చేయడం నీ మూర్ఖపు కుతంత్ర ఆలోచనకు ఉదాహరణ. నీ వల్ల కులానికి మంచి పేరు రావడం దేవుడెరుగు, నీ మాటలతో నీ చేష్టలతో కులానికి కీడు చేస్తూ నీ తప్పులన్నీ కులానికి అంటగట్టడం తగదు. రాజకీయ రహస్య కుతంత్ర అజెండాలతో మీరు తెలుగుదేశం పార్టీని ప్రజలలో డామేజ్ చేయాలని ప్రయత్నాలు చేసే కొద్ది మీ యొక్క వ్యక్తిత్వాన్ని, మీ పార్టీని స్వయంగా మీరే పాతాళానికి తొక్కుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు ని తిట్టినప్పుడు కులం గుర్తుకు రాలేదా? అరెస్టు చేస్తారని భయం వేసినప్పుడు కులం గుర్తుకు వచ్చిందా! నీలాంటి నాయకులను కులాలు నెత్తిన పెట్టుకొని ఊరేగే రోజులు పోయాయని సంగతి గుర్తుపెట్టుకొని జాగ్రత్తగా మసులుకోవడం తెలుసుకోవాలి. లేకుంటే నీవు రాజకీయంగా సమాధి కావడం ఖాయం.

# అంబటి రాంబాబుపై హత్యాయత్నం...

# పోలీస్‌స్టేషన్లో తీవ్రంగా హింసించారు..

- అంబటి,జోగిరమేష్ ఇండ్లకు నిప్పంటించి ధ్వంసం చేశారు..
- ఆంధ్రప్రదేశ్ విష ప్రచారంలో ఫస్ట్- శాంతిభద్రతల్లో లాస్ట్..
- వైయస్ జగన్‌ను సైతం చంపేందుకు వెనుకాడరు..
- తక్షణం రాష్ట్రపతి పాలన విధించాల్సిందే..
- వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఆదేశాలతోనే కూటమి నేతలు, పోలీసులు కూడబలుక్కొని ఒక్కటై మాజీమంత్రి అంబటి రాంబాబుపై హత్యాయత్నంచేయడమే కాక మళ్లీ అంబటి పైనే రెండు కేసులు పెట్టి,జైల్లో పెట్టి,పోలీస్ స్టేషన్లో అంబటిని తీవ్రంగా హింసించారని ఇలాంటి ఘటనలు భారతదేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంలో మాత్రమే జరుగుతున్నాయని శాంతిభద్రతలు అడుగంటి పోయాయని పోలీసులు,పోలీసు అధికారులు కూటమి నేతలకు మించి ప్రవర్తిస్తున్నారని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కమలాపురం నియోజక వర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మండల కేంద్రమైన చెన్నూరులోని వైయస్సార్సీపి మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి స్వగృహంలో సోమవారం సాయంత్రం రెడ్యశీ విలేకరులతో మాట్లాడుతూ కూటమినేతలు అధికార మదంతో రెచ్చిపోయి మాజీ మంత్రులు అంబటి,జోగి ఇండ్లకు నిప్పు పెట్టి ఇండ్లను వాహనాలను సైతం ధ్వంసం చేశారని జోగి రమేష్ ఇంట్లో లేని సమయం లో పెట్రోబాంబులను విసిరి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్రంలో పూర్తిగా అదుపులో ఉన్న ఫ్యాక్షను తిరిగి రగిలిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు,పవన్,లోకేష్ చెప్పినట్లు తిరుమల పవిత్రమైన కోట్లాది భక్తులకు ప్రీతిపాత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు, చేపల నూనె కలవలేదని, వైయస్సార్సీపి నేతల్లో ఏ ఒక్కరికి కనీస సంబంధం లేదని సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సిట్ చార్జిషీట్ దాఖలు చేయడంతో శ్రీతిరుమల వెంకన్న కోట్లాది భక్తుల్లో కూటమినేతలపై ఆగ్రహం వ్యక్తం కావడంతో దానిని జీర్ణించుకోలేక దాని నుండి రాష్ట్ర ప్రజానీకం దృష్టిని మరల్చేందుకు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి,మాజీ మంత్రి విడుదల రజని, బోళ్ల బ్రహ్మనాయుడు,మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడులకు పాల్పడ్డారని, హత్యాయత్నం చేశారని తిరిగి అంబటి పైనే కేసులు నమోదు చేశారని అంబటి,జోగి ఇండ్లకు నిప్పు పెట్టి ధ్వంసం చేశారని,ఇది కూటమి నేతల నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన మండిపడ్డారు.

**ఇది ప్రజాస్వామ్యమా? రాక్షస రాజ్యమా? అటవిక పాలనా?** అని ఆయన నిలదీస్తూ ఆంధ్రప్రదేశ్ విష ప్రచారంలో ఫస్ట్- శాంతిభద్రతల్లో లాస్ట్ అని ఆయన ఎద్దేవా చేశారు.వైయస్ జగన్ ఎక్కడికి వెళ్లినా జనం ప్రభంజనంలా ఉరికి వేలాదిగా,లక్షలాదిగా తరలి వస్తున్నారని దీంతో తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని భావించి దిక్కుతోచక జగన్ ను సైతం మట్టుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తక్షణం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రపతి పరిపాలనను విధించాల్సిందేనని శాంతి భద్రతలను కేంద్ర ప్రభుత్వ ఆధీనం లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్,వైయస్ భారతమ్మ, వైయస్ అవినాష్, వైయస్ జగన్ మేనత్త విమలమ్మ, వైయస్ జగన్ కుటుంబాన్ని చంద్రబాబు,పవన్, లోకేష్ , స్పీకర్ అయ్యన్న పాత్రుడు మొదలుకొని గల్లీ స్థాయి నేతల వరకు నీచంగా పత్రికల్లో రాయలేని నీచ భాషతో తిడితే జగన్ సర్కారులో ఏనాడై నా దాడులకు పాల్పడ్డ దాఖలాలు లేవని నాడు శాంతి భద్రతలు భేషుగ్గా ఉండేవని ఆ యన కితాబిచ్చారు.ఇప్పటికైనా కూటమి ప్రభు త్వం నీచ రాజకీయాలు చేస్తే ప్రజా చీత్కారా నికి గురికాక తప్పదని రెడ్యశీ తీవ్రంగా హెచ్చ రించారు. విలేకరుల సమావేశంలో వైయస్సా ర్సీపి మండల కన్వీనర్ జీయన్ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సిపి నేతలు కొండపేట ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి,సర్పంచ్ తుంగ చంద్ర శేఖర్ యాదవ్,కొండపేట వైఎస్ఆర్సిపి గ్రామ కమి టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్నెల్లి వెంకటసుబ్బయ్య (చిన్న) వైఎస్ఆర్సి పి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేటాయించే నిధులు ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూడాలి

### - విద్యారంగానికి నిధులు తగ్గిస్తే దేశాభివృద్ధి ఎలా సాధ్యం? - ఎస్టియు రాష్ట్రనాయకుడు పి.రమణారెడ్డి

కలసపాడు మేజర్ న్యూస్ : దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగానికి కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా, పెట్టుబడిగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు తగ్గించడంపై పునరాలోచించాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి కోరారు.

సోమవారం కలసపాడు లో రమణారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ఇప్పటికే మౌళిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత,దీర్ఘకాల ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు,అరకొరగా కేటాయిస్తున్న నిర్వహణ నిధులు తదితరాలపై ఈ బడ్జెట్ తగ్గింపులు మరింత ప్రభావం చూపుతాయన్నారు. నాణ్యమైన విద్య ప్రతి పౌరుని హక్కు కాగా,దాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వమే విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసంకాదన్నారు.విద్యపై పెట్టుబడి పెట్టడం అంటే దేశ అభివృద్ధిపై పెట్టుబడి పెట్టడమేనని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. విద్యకు 6 శాతానికి పైగా నిధులు కేటాయించాలన్న కొఠారి కమిషన్ సూచనలను కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కేవలం మూడు శాతం కంటే తక్కువగా నిధులు కేటాయించడం సరికాదన్నారు. అమెరికా, ఇంగ్లాండ్,స్విట్జర్లాండ్,నార్వే తదితర దేశాలు తమ బడ్జెట్లలో విద్యారంగానికి ఆరు శాతానికి పైగా నిధులు కేటాయిస్తూ, ప్రాముఖ్యతని స్తున్నాయన్నారు. అదేవిధంగా వేతన జీవులకు ఈ బడ్జెట్ ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్నారు. స్లాబులు పెంచడం,స్టాండర్డ్ డిడక్షన్ పెంచుతారని లక్షలాదిమంది పెట్టుకున్న ఆశలు అడియాశలు చేశారన్నారు.



కావున అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగానికి కేటాయింపులను తక్షణమే పెంచి, ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల యందలి మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ నియామకాలు, పరిశోధన రంగాలకు సరిపడ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విజయవాడ క్రింద పనిచేస్తున్న బాలికలకు గల నందలూరు, వనిపెంట, తొండూరు మరియు బాలురకు గల కమలాపురం, జమ్మలమడుగు గురుకులాల్లో ఐదవ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ మరియు 6,7,8 తరగతుల మిగులు సీట్ల ప్రవేశాలకు గాను 04-02-2026 నుండి 04-03-2026 వరకు ఎంజెుఖజూఎషతీవఅం.ఖజూఽటంం.అఅ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఉమ్మడి కడప జిల్లా కన్వీనర్ కెవిఎస్ రామకృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఆయా పాఠశాలల పని దినములలో గాని ఉమ్మడి కడప జిల్లాల కన్వీనర్ కార్యాలయం అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల , కళాశాల నందలూరు నందు సంప్రదించగలరు.

## 200 నివాసాలకు దారి లేకుండా చేశారు

### - న్యాయం చేసి దారి ఏర్పాటు చేయండి

### - జిల్లా కలెక్టరుకి బాధితుల మొర



**మదనపల్లె,మేజర్ న్యూస్** : 50 ఏళ్లుగా ఉన్న దారిని ఓ వ్యక్తి తన స్థలమంటూ గుంత తీసి దారి మూసేశాడని దీంతో 200 కుటుంబాలకు దారి లేక తీవ్రఇబ్బందులు పడుతున్నామంటూ బాధితులు సోమవారం జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు మదనపల్లె పట్టణం,అప్పారావుతోట,సైదాపేట,కౌసర్ మసీదు వీధి ప్రాంతాలలో సుమారు 200 కుటుంబాలు జీవనం చేస్తున్నాయన్నారు.అయితే స్థానికంగా ఉన్న మౌలాలి,అన్సర్ అలీ అనే తండ్రీ కొడుకులు దారి ఉన్న స్థలం,తమదని ఇందులో ఎవరిని అనుమతించమంటూ గుంత తీశారు.దీంతో 200 కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో ఆ వార్డు కౌన్సిలర్ ఖాజా,మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాంలు స్థానికులు వెంకటలక్ష్మి, అల్తాఫ్, మహబూబిన్నిసా,మహమ్మద్ రఫీ,కృష్ణకుమారి తదితరులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.గత 50 ఏళ్లుగా ఉన్న దారిని ఎలా మూసేస్తారని ప్రశ్నించారు.కనీసం పాలకు వెళ్లాలన్న,ద్విచక్ర వాహనం రావాలన్న,సైకిల్ వెళ్లాలన్న,నడుచుకొని వెళ్లాలన్న,నీళ్లు తెచ్చుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి తమ ప్రాంతంలో పర్యటించి మా నివాస గృహాలకు దారి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే కార్మికులకు ఎనిమిదవ పే కమిషన్‌ను వెంటనే అమలు చేయాలి

### - యూనియన్ సెక్రటరీ కామ్రేడ్ కె. విశ్వనాథ్ డిమాండ్




**నందలూరు మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం నంద లూరు మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ ఆద్వర్యం లో రాజంపేట నందు కార్మికులు ఆల్ ఇండి యా డిమాండ్స్ డే భాగంగా మజ్దూర్ యూనియన్ కార్మికులు తమ నిరసనలను తెలియజేశారు.డి.ఎ. 50% అయినందువలన రన్నింగ్ స్టాఫ్ మినహా మిగిలిన అన్ని డిపార్ట్మెంట్ లకు అల్లవెన్స్ 25% పెంచినారని,రన్నింగ్ స్టాఫ్ కార్మికులకు కిలోమీటర్ అలవెన్సెస్ పెంచలేదని ,ఎనిమిదవ పే కమిషన్ ను వెంటనే అమలు చేయాలని,సేఫ్టీ విభాగములలో పనిచేసే ప్రతి ఒక్కరికి రిస్క్ ఆల్లవెన్స్ ఇవ్వాలని, ట్రాక్ మెయింటెయినర్స్ లకు 4200 గ్రేడ్ పే అమలు చేయాలని,లోకో రన్నింగ్ స్టాఫ్ మరియు ట్రాఫిక్ రన్నింగ్ స్టాఫ్ లకు 4600,4800 గ్రేడ్ పే లు ఇవ్వాలని,లేడీ ట్రాక్ మెయింటెయినర్స్ మరియు ఇతర సేఫ్టీ డిపార్ట్ మెంట్ లలో పని చేసే ఆడవారికి వెంటనే డిపార్ట్ మెంట్ చేంజ్ ఇవ్వాలని , పెంచిన యార్డ్ స్టిక్స్ ప్రకారం స్టాఫ్ ను పెంచాలని , పాయింట్స్ మెన్ లకు 4200 గ్రేడ్ పే వెంటనే అమలు చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున తమ నిరసనలను తెలిపినారు.ఈ కార్యక్రమంలో నందలూరు బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ కె.విశ్వనాథ్, రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ బి.సాయి సందీప్, షేక్ మహమ్మద్ గౌస్, సి.వెంకటేశ్వర్లు, కె.సుబ్బారాయుడు, టి.నాగలక్ష్మి, ఎన్. లక్ష్మీ దేవి, ఇ.శివ,అమీర్ హుస్సేన్,కిషన్ సింగ్, పి.మహేష్ కుమార్, విశ్వదీప్ విశ్వ కర్మ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### - నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేయాలి - కమిషనర్ రమాదేవికి సిఐటియు నాయకులు వినతి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను అన్నమయ్య జిల్లాలో విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కె.నాగభూషణ్,కె.ఉమా మహేశ్వర రావు, ఎస్.జ్యోతిబసు,ఏ.రామాంజులు,జి.వెంకటేష్,బి.శివకుమార్,రామకృష్ణ తదితరులు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ బి.రమాదేవికి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పేద కార్మిక,రైతాంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ,కార్పొరేట్లకు అనుకూలం గా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు.బ్రిటీష్ కాలంలో అనేక పోరాటాలు,త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చిందని ధ్వజమెత్తారు.రైతు,కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు.కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే ప్రమాదకర చట్టాలను ఈ ప్రభుత్వం తీసుకొస్తుందని,మాట్లాడే స్వేచ్ఛను హరిస్తోందన్నారు.వీటిని తిప్పి



కొట్టేందుకే కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని కోరారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డు నిధులు ఇంతవరకు అందలేదని విమర్శించారు.మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందన్నారు.ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతోందన్నారు.ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు.ఈ తరుణంలో కోట్లాది మంది కార్మికులు ఫిబ్రవరి 12న చేపట్టే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కోరారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా లేబర్ కోడ్లు,పని గంటలకు వ్యతిరేకంగా,కనీస వేతన బోర్డు,భవన కార్మిక సంక్షేమ బోర్డు కోసం అసెంబ్లీలో శాసనసభ్యులు మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## నివాసముంటున్న ఇంటిని కన్న కొడుకులే కూల్చేశారు

### - అద్దె ఇంట్లో కాలం వెలదీస్తున్నాం - న్యాయం చేయాలంటున్న వృద్ధ దంపతులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : తాము ఆరుగాలం కష్టపడి, నిర్మించుకున్న ఇంటిలో ఆశ్రయం పొందుతుంటే కన్న కొడుకులే ఇంటిని కూల్చేసి బయటకు గెంటేశారని,అద్దె ఇంటిలో జీవనం కొనసాగిస్తున్నామని,తమకు కన్న కొడుకుల నుంచి రక్షణ కల్పించి న్యాయం చేయాలని వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని న్యాయం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు మదనపల్లె మండలం,పోతబోలు పంచాయతీ,శానిటోరియం సమీపంలోని తురకపల్లెకు చెందిన గఫూర్ ఖాన్,బుడాన్ భీలకు ముగ్గురు కుమారులు ఖాదరవల్లి,సైపుల్లా,జాఫర్ వల్లీలు ఉన్నారు.పాడి ఆవులను మేపుకొని,పాలు విక్రయించి కన్నకొడుకులని బాగా చదివించి ప్రయోజకులను చేశారు.ముగ్గురు కుమారులు మంచి స్థితిలో బాగా సెటిల్ అయ్యారు.తాము కష్టపడి నిర్మించుకున్న ఇంటిలో గఫూర్ ఖాన్,బుడాన్ భీలు జీవనం కొనసాగిస్తున్నారు.అయితే ఆ ఇంటి స్థలం తమకు కావాలని ఖాళీ చేసి ఎక్కడికైనా వెళ్లిపోవాలని వృద్ధ దంపతులను కన్నకొడుకులే తీవ్ర హింసలకు గురి చేశారు.వారు ఇల్లు



కదలకపోవడంతో వారం రోజుల క్రితం జెసిబిని తీసుకొచ్చి ఇంటిని కూల్చేశారు.తల్లిదండ్రులని కూడా చూడకుండా దాడి చేశారు.దీంతో ఆ వృద్ధ దంపతులు స్థానికంగా అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగి స్తున్నారు. ఆస్తికోసం కొడుకులే తమను నరకయాతనకు గురిచేస్తు న్నారని, ఇంటిని కులదోసి తరిమేసారని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్ ను కలసి వేడుకున్నారు.వృద్ధ దంపతులకు అధికారులు న్యాయం చేయాల్సి ఉంది.

## ముగ్గురు పేకాట రాయులు అరెస్ట్

**తొండూరు మేజర్ న్యూస్** : మండలంలోని మల్లెల గ్రామం లోని పొలాల్లోసోమవారం పేకాట ఆడుతున్న ముగ్గురిని ఎస్ ఐ ఘన మద్దిలేటి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పొలాల్లో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను ముందస్తు సమాచారం తో పోలీస్ పోలీస్ లతో దాడులు నిరావహించడం జరిగింది. వారి వద్ద నుంచి 3200 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

## బండ్ల గణేష్‌కీ ఘన స్వాగతం

### - జనసేన నేత దాసరి రవిశంకర్

**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ సంకల్ప యాత్రకీ జనసేన నేత డా.దాసరి రవిశంకర్ ఘన స్వాగతం పలికారు. సోమవారం ఆ యాత్ర కడప జిల్లాకు చేరుకున్న సందర్భంగా బండ్ల గణేష్ ని కలిసి శాలువ కప్పి సత్కరించారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి మొక్కు తీర్చేందుకు బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్ర చేపట్టారని, ఆయన యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపి కాపునాడు జిల్లా అధ్యక్షుడు కెపివి రమణ, హరి, ఆంజనేయులు, నాగమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## బద్వేల్ లో ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ వేడుకలు..!

**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణంలో ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉపా ధ్యాయ సంఘం ఆఫస్ ఆవిర్భావ దినోత్సవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకైక జాతీయవాద ఉపాధ్యాయ సంఘం ఆపస్ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బద్వేల్ రీజియన్ ఆధ్వర్యంలో బద్వేల్ టౌన్ లోని ఆపస్ ప్రాంతీయ



కార్యాలయం నందు ఆఫస్ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఆర్.రామకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.నందకిషోర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసులు, గోపవరం మండల శాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, బి.మఠం మండల శాఖ అధ్యక్షుడు సి.చెన్నకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏ.గురయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన 2022లో మంజూరైన సరెండర్ లీవులకు చెందిన డబ్బు విడుదల చేయాలని, అలాగే పిఆర్సి కమిటీని నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని, ప్రస్తుతం ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను అన్నింటినీ డి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయాలని కోరడం జరిగింది. గత ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలిపారు.



## మైదుకూరు ప్రాంతానికి చేరుకున్న నిర్మాత బండ్ల గణేష్ సంకల్ప యాత్ర

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు ప్రాంతానికి చేరుకున్న నిర్మాత బండ్ల గణేష్ సంకల్ప యాత్రకు సంఘీభావం తెలిపి తేనిటీవిందు ఏర్పాటు చేసిన మైదుకూరు టిడిపి నాయకులు బండి రెడ్డయ్య, శాలువ పూల మాలతో ఘనంగా సత్కారించారు. బండ్ల గణేష్ మాట్లాడుతూదేవుడి ముక్కు తీర్చుకోవడం కోసం పాదయాత్ర మొదలు పెట్టాను. నేటికి 350 కిలోమీటర్ల పాదయాత్ర ముగిసింది. దారి పొడవునా నాపై మమకారంతో అభిమానంతో ఆదరిస్తున్నారు వారికి కృతజ్ఞతలు.వచ్చే ఆది లేదా సోమవారం నాటికి తిరుమల చేరుకుని ఏడుకొండల వాడి ముక్కు తీర్చుకుంటాను. తెలుగు ప్రాంత ప్రజలపై ఏడుకొండల వాడి ఆశీస్సులు ఉండాలని అందరూ బాగుండాలని కోరుకుంటానని తెలిపారు.

## పొలతల క్షేత్రానికి "పెద్దిరెడ్డి బ్రదర్స్" ఐమాస్ లైట్ వితరణ



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతల లో మండలానికి చెందిన పాత సంగటిపల్లె పంచాయతీ, చెన్నం రాజు పల్లి గ్రామానికి చెందిన మిషన్ గంగిరెడ్డి తనయులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి (వైయస్సార్సీపి కడప ఈస్ట్ జోన్ అధ్యక్షులు)) పెద్దిరెడ్డి రఘునాథరెడ్డి సమన్వయంతో 45 అడుగుల పొడవుతో ఐమాస్ లైట్ పోల్ స్థాపించడం జరిగింది. ఈ లైటింగ్ వల్ల పొలతల క్షేత్రానికి , మరియు చుట్టుపక్కల ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందుతాయనటంలో సందేహం లేదు.... ఈ కార్యక్రమం పెండ్లిమర్రి మండల ఎంపీపీ మాచనూరు వరలక్ష్మి , ఆమె భర్త వీరారెడ్డి ప్రారంభించటం విశేషం.

## ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి తన సొంత నిధులతో 4,000 పెన్షన్ అందించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట అగ్రహారం లో ఉన్నటువంటి తొలికొండ వెంకటసుబ్బమ్మ కు వృద్ధాప్య పెన్షన్ అందడంలేదని విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి తన సొంత నిధులతో 4,000/- అందచేయించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి ,ఈ కార్యక్రమంలో రాఘవరాజుపురం సర్పంచ్ ఆర్ వి రమణ ,వైస్సార్ సీనియర్ నాయకులు బత్తల మణి, మైనారిటీ సభ్యులు షఫీ, కొన్ని పాటి ప్రసాద్, వైయస్సార్ యువ నాయకులు బీసీ సంగం నియోజకవర్గ ఇన్చార్జ్ కుంటూరు హరిబాబు, గొట్టం లక్ష్మీనారాయణ, అందే వెంకటేష్ పాల్గొన్నారు.



## రోడ్డుకు ఇరువైపులా ఉన్న పూల అంగళ్లను తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం కాకుండా చూడాలి

- డ్రైనేజ్ కాలువ పైన పెట్టుకున్న తోపుడుబండ్లను తీసివేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి
- సబ్ కలెక్టర్ బావనకు వినతి పత్రాన్ని అందజేసిన చప్పిడి సోదరులు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సుండుపల్లిలోని రాయచోటి రోడ్డులోని సబ్స్టేషన్ నుంచి పింఛా రహదారిలో వీధుల వంక వరకు, అలాగే కోడల నుంచి కంచి పాటి వాండ్ల పల్లి రోడ్డు లోని వంక వరకు రోడ్డు ఇరువైపులా ఆక్రమణకు గురైందని అందువలన వాహనాలు రాకపోకల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనితోపాటు బస్టాండ్ కూడాల నుండి పింఛా రోడ్డులో సంత భవనాలు యజమానులు తమ దుకాణాల ముందున్న స్థలంలో తోపుడు బండ్లు వ్యాపారులకు అద్దెకిచ్చారని వీరు రోడ్డు పక్కన మురికి కాలువలపై బండ్లు పెట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని మురికి కాలువలు శుభ్రం చేయుటకు కూడా వ్యాపారులు ఆక్రములతో సమస్యలు నెలకొన్నాయని దీనివలన కాలవలోని మురికి నీరు రోడ్డుపై ప్రవహించి పరిశుభ్రత లేకుండా పోయిందని, ఈ ఆక్రమణలు తొలగించుటకు స్థానిక అధికారులు చర్యలు చేపట్టలేదని, రోడ్డు ఇరువైపులా ఉన్న పూల అంగళ్లను, డ్రైనేజ్ కాలువలు పైన పెట్టుకున్న తోపుడుబండ్లను , డ్రైనేజ్ కాలవుల పై బండలు వేసి ఆక్రమించుకుని అద్ది వసూలు చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలని అలాగే ఆక్రమణకు గురైన రోడ్డు ఇరువైపులా ఉన్న స్థలాన్ని స్వయంగా పరిశీలించి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన కి, మండల ఎమ్మార్వో మహబూబ్ చాంద్ కి,తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు , మండల తెదేపా అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈ సమస్య దీర్ఘకాలంగా ఉందని ఈ సమస్యపై స్పందించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ కి ఎమ్మార్వో కి తెలియజేశారు. తదనానంతరం సబ్ కలెక్టర్ భావన, ఎమ్మార్వో మహబూబ్ చాంద్ లు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు అందజేశారు.

## జనసేన నాయకుల దాడులను అరికట్టాలి

- జిల్లా కలెక్టరుకి కాంగ్రెస్ నేత ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి వినతి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన నాయకుడు మైఫోర్స్ మహేష్,అతని సోదరుడు ఉమేష్ చేస్తున్న దాడులను అరికట్టాలని,తనపై జరిగిన దాడికి న్యాయం చేయకపోతే రిలే దీక్షలకు కూర్చుంటామని కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరుని కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ములకలచెరువు మండలంలో సీనియర్ కాంగ్రెస్ నేతగా ఉన్నానన్నారు.పిటిఎం మండలం జడ్పిటిసిగా,ఎంపీపీగా,మొలకలచెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశానని, మూడు పర్యాయాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేశానన్నారు.తాను గత నెల 29వ తేదీ స్థానిక ఎస్బిఐ కాలనీ సమీపంలోని ఏఎస్ఆర్ లాడ్జి వద్దకు రావడం జరిగిందన్నారు.రోడ్డుపై కారు పార్కింగ్ చేయగా అదే భవనంలో అద్దెకుంటూ హోటల్ నిర్వహిస్తున్న జనసేన నాయకుడు మైఫోర్స్ మహేష్,ఉమేష్ లు తన కారుకు తాళాలు వేసి వెళ్లనీయకుండా అడ్డుకున్నారన్నారు .ప్రశ్నించడంతో తన హోటల్ ముందు కారు ఎలా పార్కు చేస్తావని, దౌర్జన్యం చేసి దాడికి తెగబడ్డాడన్నాడు.తనపై హత్యాయత్నానికి పాల్పడితే స్థానికులు అడ్డుకుని కాపాడితే తాను మూడురోజులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందానన్నారు.అయితే పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. తనపైనే కాదు చాలామందిపై అతడు దాడులు చేశాడని,అంతే కాకుండా భవనానికి అద్దె చెల్లించకుండా యజమాని సుధాకర్ రెడ్డిని ఇబ్బందులు పెడుతున్నాడన్నారు.భవనాన్ని ఖాళీ చేయకపోగా అతనిపై కోర్టులో కేసులు వేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నానా యాగి చేస్తున్నాడన్నారు.వీటిపై పోలీసులు విచారించి తగుచర్యలు చేపట్టాలన్నారు.తమకు జరిగిన దాడిపై తగు చర్యలు చేపట్టకపోతే రిలే దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు. వీరితోపాటు మొలకల చెరువు మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## బాలునికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

- దాతలు, ఓ, వేణుగోపాల్ రెడ్డి, ఓ, శ్యామసుందర్ రెడ్డి

కమలాపురం మేజర్ న్యూస్ : పెద్ద చెప్పలి ఎస్సీ కాలనీకి చెందిన చిన్న గారి, శ్రీనివాసులు కుమారుడు వెంకట తేజ అనారోగ్యంతో చెన్నై కామకోటి చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున విషయం తెలిసినదే తోటి బాలలతో ఆడుకోవలసిన చిన్నారి అనారోగ్యంతో చికిత్స పొందుతునాడు తల్లిదండ్రులు దాతల సహకారి కోసం ఎదురుచూస్తున్నారు ఈ విషయం తెలుసుకొని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన ఓ వేణుగోపాల్ రెడ్డి ఓ శ్యామసుందర్ రెడ్డి సోమవారం ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు లక్ష రూపాయలు చికిత్స కోసం బాలుని తల్లిదండ్రులకు అందించారు ఈ సందర్భంగా పెద్దపల్లి గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెప్పలి గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ యువత పాల్గొన్నారు.





## పలు సమస్యలపై రెవెన్యూ క్లినిక్‌లో సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం : జనసేన నేత రామా శ్రీనివాస్

సుండుపల్లె మేజర్ న్యూస్ : టి.సుండుపల్లి మండలంలోని తహసీల్దారు కార్యాలయం పక్కన ఉన్న స్కూల్ గ్రౌండ్‌లో సబ్ కలెక్టర్ హెచ్ యస్ భావన గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో సబ్ కలెక్టర్ హెచ్ యస్ భావన గారికి రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేన సీనియర్ నేత రామా శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన ప్రతి చిన్న విషయానికి కూడా సమస్యలు పట్ల భాదితులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ విసుృపోతున్న సందర్భాలను గుర్తు చేసి సంబంధిత అధికారులు ద్వారా ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉంటూ అన్ని రకాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విదంగా కృషి చేయాలని కోరారు. తదనంతరం కడప జిల్లాలోని ప్రస్తుతం రాజంపేట కు రెవెన్యూ అవసరాల రిత్యా రెవెన్యూ డివిజన్లో ఉన్నటువంటి టి.సుండుపల్లి మరియు వీరబల్లి మండలాల ప్రజలకు ఆర్టీవో కార్యాలయానికి సంబంధించి రాజంపేట కు దాదాపు 50 నుంచి 65 కిలోమీటర్లు దూరంతో పాటు రెండు కొండలు ఘాట్ రోడ్డు దాటుకొని వెళ్లాలన్న తిరిగి రావాలన్నా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విశాయనికై ప్రజలందరి అభీష్టం మేరకు రాయచోటి రెవిన్యూ డివిజన్ లోకి చేర్చినట్లైతే దాదాపు ఈ రెండు మండలాల్లో ఒక లక్ష 50 వేలు జనాభా సంబంధించిన ప్రజలకు 15 నుంచి 20 కిలోమీటర్ల దూరంతో రవాణా కు సౌకర్యవంతంగా మరియు ప్రజలందరికీ సౌలభ్యంగా ఉంటుందని ప్రజలందరి ఆవేదన తక్షణమే పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని టి.సుండుపల్లి మరియు వీరబల్లి మండలాల ప్రజలందరి డిమాండ్ కొరకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, డిప్యూటీ తహశీల్దార్ యూనిత్ కుమార్ రెడ్డి,అన్ని రకాల రెవెన్యూ శాఖ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు కూటమి నేతలు పాల్గొనగా వీరితో పాటుగా పలు రకాల సమస్యలు పట్ల భాదితులు పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేశారు.

## ఘనంగా పదవీ విరమణ



కలసపాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయంలో డినరీ చైర్మన్ గా పనిచేసిన రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ పదవీ విరమణ సభ ఇన్చార్జి డీనరీ చైర్మన్ రెవరెండ్ బండి శామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా చర్చి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల డయాసిస్ బిషప్ ది రైట్ రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు హాజరైనారు. ఈ సందర్భంగా బిషప్ సంతోష్ మాట్లాడుతూ గురువు వృత్తి పవిత్రమైనదినీ రెవరెండ్ ఆనంద్ కుమార్ 24 సంవత్సరాలు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం బిషప్ దంపతులు,కమిటీ సభ్యులు, సంఘస్తులు,బంధువులు మరియు తదితరులు ఘనంగా సన్మానించారు మరియు బహుమతులు అందజేశారు. భోజన విందు రెవరెండ్ ఆనంద్ కుమార్ బాబు కుటుంబం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీనరీ చైర్మన్ రెవరెండ్ బండి శామ్యూల్, ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ డాక్టర్ పెరుమాళ్ళ వరప్రసాద్, రిటైర్డ్ డీసీ జేసీ ప్రభాకర్,రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్, రెవరెండ్ గద్ద మధుకర్, రెవరెండ్ పల్లవోలు అనిల్ కమిటీ సభ్యులు బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, కారు శకుంతలమ్మ, పబ్బతి ప్రసన్న, వసంత కుమారి, మేస సరళ సలోమి, సింగమల, కీర్తికావేరి,యేసుదాస్, స్వామిపాదం, డేవిడ్, వరదరాజు, విజయజ్యోతి, గీతారూత్, బేబీ సరోజ,సలోమి, స్టీఫెన్,కారు.జె.ప్రవీణ్ కుమార్,యెషయా, శ్యామ్ సంగీతరావు, సుధానంద్,జోయెల్ రాజు, మోజస్, రవి,సునీల్,వినీల్, ప్రభు కుమార్,రిచర్డ్స్,మార్టిన్, ప్రవీణ్ సంఘస్తులు, స్త్రీల మైత్రి సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పట్టని పాలకులు

### – శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డికి యుటిఎఫ్ వినతి



**కడప మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని, ఈ నెల 11వ తేదీ నుండి జరగనున్న శీతాకాల బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డికి యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యాచరణలో భాగంగా సోమవారం సాయంత్రం కడపలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డిని కలిసి యుటిఎఫ్ నాయకులు పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపడుతున్న పాలకవర్గాలు, తీరా గద్దెనెక్కాక ఉద్యోగులను విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నియమించిన 12వ పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం పూర్తయినా నూతన కమిషన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. గత 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 30 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా, దీపావళి కానుకగా ఒక్క డీఏను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని, 2024 జూన్ తర్వాత పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యూటీ, లీవ్ ఎన్ క్యాష్మెంట్ల చెల్లింపులు సైతం లేవన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోక, సంవత్సరాల తరబడి వివరాల సమాచార సేకరణలోనే కొనసాగుతున్నదని ఆరోపించారు. ప్యాకేజీ రేట్లు పెంచని కారణంగా ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై వైద్యం అందించడానికి నెట్వర్క్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయని, నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఫిబ్రవరి 17వ తేదీ వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను గట్టిగా ప్రశ్నించి, పరిష్కారానికి తమ వంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, ఎస్.శివ శంకర్, ఎం.బాబు, జి.సమీర్ భాష, బి.ప్రకాశ్ బాబు, వై.శ్రీహరి రావు, ముజఫర్ రెహ్మాన్, కె.గురు మోహన్, ఎస్.శివ శంకర్ రెడ్డి, డి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై అవగాహన సమావేశం

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీకాంత్ తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు మండలం, ఖాదర్ బాద్ గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. భద్రత మీ చేతుల్లోనే ఉంది, అప్రమత్తతే మీ భద్రత" అనే నినాదంతో ప్రొద్దుటూరు మండలం లోని ఖాదర్ బాద్ గ్రామం లో ప్రజలను సమావేశ పరిచి దొంగతనాల నివారణ, సైబర్ క్రైమ్, ఇతర రాష్ట్రాల దొంగల గ్యాంగ్స్ ద్వారా ఇంటి దోపిడీలు మరియు రోడ్డు ప్రమాదాలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ నిర్వహించారు. ప్రజలు, ముఖ్యంగా ఇంటి వద్ద ఉండే మహిళలు, అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు సూచించారు. ఇంటికి బలమైన తాళాలు ఏర్పాటు చేయాలని కుక్కలు పెంచడం ద్వారా అప్రమత్తత వీలైతే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే బంగారం, వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని. చిక్కు, వెంట్రికలు, అమ్ముతాం అని మరియు రకరకాల కారణాలతో ఇంటింటికి తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గమనించి, రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కాలనీ లో వీధుల్లో వాకింగ్ చేసే సమయములో బైకుల్లో వచ్చి మహిళల మెడలో ఉన్న చైన్లు లాక్కొని పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు మరో పట్టణాలు లేదా గ్రామాలకు వెళ్తున్నప్పుడు, బలమైన తాళాలు ఉపయోగించి తాము



ఉన్న ప్రదేశం, లొకేషన్ మరియు ప్రయాణ వివరాలు పోలీస్ లకు తెలియచేస్తే భద్రత కల్పిస్తామని సూచించారు. అదే విధంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అపరిచితులు కనిపిస్తే వెంటనే డైల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. అదే విధంగా డిజిటల్ అరెస్ట్' పేరుతో వచ్చే ఫేక్ కాల్స్ మరియు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలంటూ వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్' పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ ఎవరైనా ఆర్థికంగా మోసపోతే, వెంటనే గోల్డెన్ అవర్ లో నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేసి, నిందితుల ఖాతాలను స్తంభింపజేయాలని సూచించారు.

# దళితులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుదాకర్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** దళితులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుదాకర్ మాదిగ కోరారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి వాటిని అరికట్టాల్సిన అవసరం వుందని స్పష్టం చేశారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో స్వామినాథ్ అనే వ్యక్తి ని దారుణంగా హింసించడం, పత్తికొండ లో రమేష్ అనే దళితునిపై దాడి చేయడం దారుణమైన సంఘటనలని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రొద్దుటూరు లో తనపై కూడా ఓ కౌన్సిలర్ తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, మరో వైపు ఇంకో దళిత నాయకుడు తనను విమర్శించేలా ప్రోత్యహించారని వివరించారు. తనకు ఆ కౌన్సిలర్ నుండి ప్రాణహాని వుందని, త్వరలోనే ఈ విషయమై ఎస్పీ ని కలిసి రక్షణ కోరాతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులుగా సుబ్బరాయుడు, కొండయ్య, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణలో పాల్గొన్న నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు టౌన్ గాండ్ల వీధికి చెందిన ఉత్తరాది వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ కార్యక్రమం పాత బజారులోని బత్యాల భవన్లో నిర్వహించడం జరిగినది. ఈ సంద ర్భంగా దంపతులు ఇరువురికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య ,కోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు .వైసీపీ యూత్ విగ్నేష్ రాయల్ మొదలగువారు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో బాలాలయంలో అమృత కలశం కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలోవాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం మన క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఫిబ్రవరి నెలకు గాను అమృత కలశం అందించిన దాతలు.కీర్తిశేషులు యాదాళ్ల కృష్ణమూర్తి వీరి ధర్మపత్ని కీర్తిశేషులు ధనమ్మ దంపతుల కుమారుడు హేమంత్ ధర్మపత్ని అమలా నిరుపేదల ఆకలి తీర్చే ఈ మహత్తర కార్యానికిముందుకువచ్చినఈదంపతులకుమా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మన కుల దైవం వాసవి మాత అమ్మవారిని ప్రార్థిస్తున్నాము.అలాగే, మీ వంతు విలువైన సమయాన్ని ఈ కార్యక్రమం కొరకు కేటాయించి ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ వంతు సహకారాన్ని అందిస్తూ ప్రోగ్రాంను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.



# వి.పీ.ఆర్ కండ్రిగ పంచాయతీలో సిమెంట్ రోడ్డు భూమి పూజలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : గ్రామ రహదారుల అభివృద్ధికి చర్యలు.. విపీఆర్ కండ్రిగ లో సిమెంట్ రోడ్ పనులకు భూమి పూజ చేసిన ముక్కా రూపానంద రెడ్డి .రైల్వే కోడూరు మండలం వి.పీ.ఆర్ కండ్రిగ పంచాయతీ మరియు దేశెట్టిపల్లి ,అబ్బీరాజు పల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూలి గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నాము.రోడ్లు గ్రామ అభివృద్ధికి కీలకమని, నాణ్యమైన పనులతో ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామనిఅన్నారు.కార్యక్రమంలోఅధికారులు,డీసీఎంఎస్‌చైర్మన్ జయ ప్రకాశ్,ఎన్డీఏకూటమినాయకులు,గ్రామస్తులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

